




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

వైఎస్ఆర్ కడప

పేజీలు - 08

బుధవారం 10 సెప్టెంబర్ 2025




# డేటా తుస్స్!

## టీడీపీలో రాజుకుంటున్న అంతర్గత అసంతృప్తి?

ఏం తమ్ముళ్ళు.. మీరంతా కష్టపడ్డారు. పార్టీ కోసం నిజాయితీగా పనిచేసిన ప్రతికార్యకర్త డేటా అంతా నాదగ్గర ఉంది. వారిని గుర్తించి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తాం. పదవుల కోసం ఏ నాయకుడి చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఎటువంటి నేతల సిఫార్సులు అక్కర లేదు. ఈ సారి మారిన చంద్రబాబును చూస్తారు.

– సీఎం చంద్రబాబు

దీంతో ప్రతిసాధారణ టీడీపీ కార్యకర్త సంతోషం వ్యక్తం చేశారు. తమ శ్రమకు అధిష్టానం నుంచి గుర్తింపు లభిస్తుందని ఆశించారు. పదువుల కోసం కళు ్కాయలు కాచేలా ఎదురు చూశారు.. చూస్తున్నారు. కానీ మళ్లీ.. మళ్లీ నేతల సిఫార్సులకే అధిష్టానం పెద్దపీట వేస్తోంది. పార్టీ కోసం పని చేశారా? వారి బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి? అరా తీయకుండానే అధిష్టానం పదవులు కట్టబెడుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నారు. నిజమైన కార్యకర్తలకు, నేతలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన కనిపిస్తోంది. 80 శాతం నామినేటెడ్ పోస్టులు భర్తీ కావడంతో జిల్లా టీడీపీ క్యాడర్‌లో నైరాశ్యం కనిపిస్తోంది. కీలక నేతలు సైతం నామినేటెడ్ పదవులపై మెల్లిగా ఆశలు వదులుకుంటున్నారు.

- నిజాయితీ నేతలకు నామినేటెడ్ పోస్టుల్లో మొండిచేయి
- అధినేత చెప్పిందొకటి, అమలు జరుగుతోంది మరోకటి..
- మళ్లీ..మళ్లీ సిఫార్సులకే అధిష్టానం పెద్దపీట
- రాష్ట్ర వ్యాప్తంగా 80శాతంపైగా నామినేటెడ్ పోస్టుల భర్తీ
- జిల్లాకు దక్కని రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవులు..
- డైరెక్టర్ పోస్టులతోనే సరిపెట్టిన అధిష్టానం
- జిల్లా టీడీపీ క్యాడర్‌లో నైరాశ్యం?..

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీలో నామినేటెడ్ పోస్టుల సందడి కనిపిస్తోంది. దాదాపు అన్ని జిల్లాలకు రాష్ట్ర, జోనల్, జిల్లా స్థాయి పదవులు దక్కుతున్నాయి. అయితే కడప జిల్లాలో సమర్థులైన నేతలు అధిష్టానం కంటపడలేదేమో..ఫలితంగా జిల్లా నేతలకు ఎవరికి రాష్ట్రస్థాయి చైర్మన్ పోస్టులు దక్కడం లేదనే వాదనలు వినిపిస్తోంది. ఒకటిఅరా డైరెక్టర్ పోస్టులతో సరిపెట్టారు. దీంతో జిల్లా నేతల్లో అసంతృప్తి రగులుతోంది. నిరాశ..నిస్పృహలు అలుముకుంటున్నాయి. పార్టీ కోసం కష్టించిన మిగతా 2పేజీలో

## కూటమి ప్రభుత్వంలో
# రైతులకు అప్పులు, ఆత్మహత్యలే

### మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం రైతులకు అప్పులు, ఆత్మహత్యలే మిగిలుస్తున్నదని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు ప్రొద్దుటూరులో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఆధ్వర్యంలో అన్న దాత పోరు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ము న్సిపల్ కార్యాలయం నుండి వ్యవసాయ మార్కెట్ వరకు ర్యాలీ కొనసాగిం చింది. అనంతరం వ్యవసాయ సంయుక్త సంచాలకులు ..మిగతా 2వపేజీలో

**మరిన్ని ఆందోళన వార్తలు లోపలి పేజీల్లో**

## హాస్టళ్లలో మౌలిక వసతులకు
# ప్రాధాన్యత!

- విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- యర్రగుంట్ల మండలం పోట్లదుర్తిలో ఎస్సి బాయ్స్ హాస్టల్‌లో మంత్రి ఆకస్మిక తనిఖీ



కడప ప్రతినిధి/యర్రగుంట్ల – మేజర్ న్యూస్

సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం కడప జిల్లా యర్రగుంట్ల మండలం పోట్లదుర్తిలో ఎస్సి బాయ్స్ ..మిగతా 2వపేజీలో




# ఆందోళన వద్దు!

- సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి
- ఇప్పటికే 12,800 మెట్రిక్ టన్నులు పంపిణీ
- మరో వారంలో 50 వేల మెట్రిక్ టన్నులు అందుబాటులోకి
- అక్రమంగా నిల్వ ఉంచితే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

2లో

కడప బ్యూరో – మేజర్‌న్యూస్ : జిల్లాలో ఖరీఫ్ సీజన్ కు సరిపడా యూరియా నిల్వలు పుష్కళంగా ఉన్నాయని ప్రణాళికా బద్దంగా పంపిణీ కార్యక్రమం సాగుతోందని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మం గళవారం జిల్లా కలెక్టర్‌లోని విసి హాలులో జిల్లాలో యూరియా నిల్వలు, పంపిణీపై జిల్లా కలె క్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో

## నీరు కోనలో స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం

### పదిమందికి వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరు



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : పెండ్లిమర్రి మండలం,గంగనపల్లె గ్రామ పంచాయతీలోని నీరు కోన యానాది కాలనీలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 10 మందికి వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరు చేయడం జరిగింది. కార్యక్రమంలో పెండ్లిమర్రి మండల అభివృద్ధి అధి కారి జగన్‌మోహన్‌రెడ్డి, గంగనపల్లి పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

## హాస్టళ్లలో మౌలిక వసతులకు ప్రాధాన్యత!

(మొదటి పేజీ తరువాయి)



హాస్టల్‌లో మంత్రి డా.స్వామి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల రూ.44 లక్షలతో హాస్టల్ లో మరమ్మతులు చేసినందుకు సీఎం చంద్రబాబు, మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. వర్షాకాలంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా హాస్టల్ ప్రాంగణంలో రేకులతో రూఫ్ ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి సంబంధిత శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ పేర్లతో హాస్టల్లో బోర్డు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు కావలసిన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పిస్తోంది, విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆకాంక్షించారు.

## రైతులకు అప్పులు, ఆత్మహత్యలే మిగిలుస్తున్న కూటమి ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

అనితకు రైతుల సమస్యలపై ఆయన వినతి పత్రం అందజేశారు. మొదట ర్యాలీ ప్రారంభించగానే అక్కడికి వచ్చిన పోలీసులు ర్యాలీ నిర్వహించకుండా వైసీపీ శ్రేణులను అడ్డుకోవడంతో వద్ద ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అక్కడే రాచమల్లు ఆధ్వర్యంలో వైసిపి శ్రేణులు ధర్నాకు దిగారు. చివరకు పోలీసులు ర్యాలీకి అనుమతులు ఇవ్వడంతో ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వైఫల్యం స్పష్టం అవుతోందన్నారు. గత ఎన్నికలలో రైతు భరోసా కింద 26000 ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు ఎలాంటి సహాయం అందించకపోవడం కూటమి ప్రభుత్వ వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. ఇటీవల రాష్ట్రంలో యూరియా సరఫరా లో బ్లాక్ మార్కెట్కు తరలించి యూరియా కొరతను సృష్టించిన కూటమి ప్రభుత్వం రైతుల జీవితాలతో ఆటలాడుతోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు జరుగుతున్న అన్యాయాలు సమస్యలపై గలమెత్తిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలను అడ్డుకునే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. తక్షణమే కూటమి ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారానికి రుచి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైస్ చైర్మన్లు పాతకోట బంగారు మునిరెడ్డి, సిఎస్ ఖాజా మొహిద్దీన్, వైసీపీ పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి, పాతకోట వంశీధర్ రెడ్డి ఆప్కాబ్ మాజీ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ, వైసీపీ నాయకులు మల్లెల రాజారాం రెడ్డి, రాగా నరసింహా రావు, తుపాకుల వెంకట రమణ, నల్లదేసి జంగమయ్య, మరియు మహిళా నేతలు రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డేటా తుస్స్!

(మొదటి పేజీ తరువాయి)

నేతలకు సరైన గుర్తింపు లభించడం లేదనే వాదనలు బలపడుతున్నాయి. వాస్తవానికి సీఎం చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే నామినేటెడ్ పోస్టుల భర్తీపై కీలక ప్రకటన చేశారు. పార్టీ కోసం కష్టపడిన వారి సేవలకు తగిన గుర్తింపు లభిస్తుందని, నామినేటెడ్ పోస్టుల్లో వారికి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. పదవుల కోసం నేతల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, వారి సిఫార్సులు అక్కర లేదని, తమ వద్ద ప్రతి కార్యకర్త, నాయకుడి డేటా ఉందని చెప్పారు. ఆమేరకే పదవులు దక్కుతాయని తెలిపారు. ఎవరు నిజంగా పని చేశారు.. ఎవరు షో చేశారు అనేది అధిష్టానానికి స్పష్టంగా తెలుసన్నారు. ఇక మారిన చంద్రబాబును చూస్తారని ప్రకటించారు. దీంతో ప్రతిసాధారణ టీడీపీ కార్యకర్త సంతోషం వ్యక్తం చేశారు. తమ శ్రమకు అధిష్టానం నుంచి గుర్తింపు లభిస్తుందని ఆశించారు. పదువుల కోసం కళ్ళుకాయలు కాచేలా ఎదురు చూశారు.. చూస్తున్నారు. నామినేటెడ్ పదవుల పంపకం మొదలు పెట్టినప్పటి నుంచి నేటికి ఆదే ఆశతో ఉన్నారు. కానీ ఇక్కడ అధినేత బాబు చెప్పిన మాటల్లో కొన్ని కనిపించడం లేదు. వినిపించడం లేదు. కష్టపడిపని చేసిన ప్రతికార్యకర్త సమాచారం తమవద్ద ఉందని చెప్పారు. వారికే పదవులన్నారు. కానీ అమలులో అది జరగడం లేదని పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ సీనియర్ నేతలు, ఎమ్మెల్యేల సిఫార్సులతోనే పదవులు కట్టబెడుతున్నారు. వారి లేఖలు లేనిదే కార్యకర్తల దరఖాస్తులు కూడా అధిష్టానం స్వీకరించడం లేదని ద్వితీయ స్థాయి క్యాడర్ వాపోతోంది. పార్టీ కోసం కష్టపడి పని చేసిన సీనియర్ నేతలను సైతం ఎమ్మెల్యేలు దూరం పెట్టారు. వారి అనుచరులకు, అనుకూలమైన వారికే పదవులు దక్కేలా సిఫార్సు లేఖలు సమర్పించారు. జిల్లాలో ఒక ఎమ్మెల్యే ఏకంగా తన చుట్టూ చేరిన వైసీపీ క్యాడర్‌ను ప్రోత్సహించి టీడీపీ పాతకాపులను దూరం పెట్టారు. ఈ విషయంపై అధిష్టానానికి సైతం ఫిర్యాదులు వెళ్ళాయి. మరో ఎమ్మెల్యే ఏకంగా తమ నియోజక వర్గానికి ఎవరికి రాష్ట్ర చైర్మన్ స్థాయి పోస్టులు అక్కర లేదని అధిష్టానానికి స్పష్టం చేసినట్లు ఊహాగానాలు సాగుతున్నాయి. ఈ విషయం తెలిసీ టీడీపీ నేతలు అవాక్కయ్యారు. దీంతో అధిష్టానం కూడా నేతలు, ఎమ్మెల్యేల సిఫార్సులకే ప్రాధాన్యత ఇస్తూ నామినేటెడ్ పదవుల పంపిణీలో జిల్లాకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడంలేదని సమాచారం. పార్టీ కోసం పని చేసిన వారి డేటా ఏమైంది?.. నేతల సిఫార్సులే తప్పని సరా? అంటూ పార్టీ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు 135 కార్పొరేషన్లకు చైర్మన్లను ప్రభుత్వం నియమించింది. ఇందులో కడప జిల్లా నేతల పేర్లు భూతద్దం పెట్టి వెతికినా కనిపించవు. ఏ ఒక్కరికి కూడా అవకాశం లభించలేదు. దీంతో జిల్లా నేతలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కీలక నేతలు రాష్ట్రస్థాయి పదవులపై మెల్లిగా ఆశలు వదులుకుంటున్నారు. వారిలో నైరాశ్యం అలుముకొంటోంది.

### ప్రతిసారి ఆశల ఎదరుచూపులే..

వాస్తవానికి నామినేటెడ్ పోస్టులపై జిల్లా నేతలు మొదటి నుంచి భారీ ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటి వరకు ప్రకటించిన రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పోస్టులలో కడప జిల్లాకు గుర్తింపు లభించలేదు. జిల్లాలోని ముఖ్యమైన నేతలకు ఎవరికి పదవులు దక్కలేదు. అయినా ఆశ చావక ప్రతి జాబితా కోసం ఎదురుచూడటం జిల్లా నేతలకు అలవాటుగా మారింది. జిల్లా కేంద్రమైన కడపలో పార్టీకి వీరవిధేయతగా పని చేస్తున్న సీనియర్ నేతలున్నారు. ప్రొద్దుటూరు నియోజక వర్గంలో విద్యాసంస్థల అధినేత వియస్.ముక్తియార్, డాక్టర్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, టీడీపీ మాజీ జిల్లా అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌నాయుడు సోదరుడు సీఎం సురేష్‌నాయుడు, ఈవీ సుధాకర్‌రెడ్డి, అదేవిధంగా జమ్మలమడుగు టిక్కెట్‌ను పొత్తు ధర్మంలో త్యాగం చేసిన టీడీపీ నియోజక వర్గ ఇంఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, టీడీపీ నాయకుడు జంబాపురం రమణారెడ్డి, పులివెందులలో మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, పేర్ల పార్థసారధి రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బద్వేల్ నియోజక వర్గం నుంచి టీడీపీ నియోజక వర్గ ఇంఛార్జి రితేష్‌రెడ్డి, మహిళా నేత ఝాన్సీ వంటి నేతలందరూ రాష్ట్రస్థాయి పదవులు ఆశిస్తున్నారు. పలు సందర్భాల్లో అధినేతకు విన్నవించుకున్నారు. కానీ ఫలితం లేకపోయింది. జిల్లాకు సంబంధించిన ఏ ఒక్క నేతకు కూడా రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవి దక్కలేదు. కడప జిల్లాను పూర్తిగా విస్మరించినట్లు తెలుస్తోంది. దీంతో జిల్లా నేతల్లో అంతర్గత అసంతృప్తి రగులుతోంది. పార్టీ కష్టకాలంలో వెన్నంటి నిలిచిన నేతలను, క్రమశిక్షణతో పార్టీ కోసమే కష్టపడిన నేతలకు కూడా అధిష్టానం సరైన గుర్తింపు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందరం సమిష్టిగా పని చేయడంతోనే గత ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు కూటమి సాధించిందని వారు ఈసందర్భంగా గుర్తు చేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 80 శాతం కార్పొరేషన్లకు చైర్మన్లు, డైరెక్టర్ల నియామకం పూర్తయింది. ఇందులో జిల్లాకు స్వల్ప సంఖ్యలో డైరెక్టర్ పోస్టులు మాత్రమే దక్కాయని నేతలు వాపోతున్నారు. ఈ విషయంపై పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దృష్టి సారించాలని పార్టీ సీనియర్ నేతలు కోరుతున్నారు. పార్టీలో అంతర్గతంగా పెరుగుతున్న అసంతృప్తికి ఆదిలోనే చెక్ పెట్టాలని వారు సూచిస్తున్నారు.

# ఆందోళన వద్దు!

(మొదటి పేజీ తరువాయి)

పాటు జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్, జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యవసాయ అవసరాల నిమిత్తం ప్రభుత్వం సరఫరా చేస్తున్న యూరియాను.. అక్రమంగా విక్రయించడం లేదా ఇతర అవసరాలకు మళ్లించినా.. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హెచ్చరించారు. జిల్లాలో లక్షా ఎకరాల్లో వారి సాగుబడి ప్రణాలికను జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా కేసి ఆయకట్టు పరిధిలో 45 వేల ఎకరాల్లో వరి పంట విస్తారంగా సాగులో ఉందని, మరో నెల రోజుల్లో సాగు విస్తృతి 80 వేల ఎకరాలకు పెరగనుందన్నారు. సాగులో ఉన్నాయన్నారు. ఈ ఏడాది 3 వారాల ముందే సరిపడా వర్షపాతం నమోదు కావడంతో కేసి, బ్రహ్మంసాగర్ ఆయకట్టులో రైతులు ఉత్సాహంగా వరి పంటను సాగు చేస్తున్నారన్నారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఇప్పటికే 12,800 మెట్రిక్ టన్నుల యూరియాను ఆయా ప్రాంతాల రైతు సేవ కేంద్రాలు, సంబందిత డీలర్ల ద్వార అందించామన్నారు. మరో వారంలో 50 వేల మెట్రిక్ టన్నులు అందుబాటులోకి రానుందన్నారు. జిల్లా రైతాంగానికి సరిపడా యూరియాను అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అయితే శాస్త్రీయ పరంగా.. రైతులు ఒక ఎకరాకు ఒకటి లేదా ఒకటిన్నర బస్తాను మాత్రమే మూడు విడతలుగా వాడాల్సివుందని తెలిపారు. అధిక మోతాదులో యూరియాను వినియోగించడం వల్ల అనేక అనర్థాలు ఎదురయ్యే అవకాశాలున్నాయన్నారు. అయితే.. ఇప్పటికే రైతులు ఎకరాకు 2-3 బస్తాలు వినియోగించడం జరిగిందన్నారు. మరి కొందరు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేసి నిల్వ ఉంచుకుని.. కృత్రిమ కొరత సృష్టించవద్దని.. రైతులకు తెలియజేస్తూ.. సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచామన్నారు. కావున జిల్లా రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం ఉందన్నారు. మన జిల్లాలో ఇప్పటివరకు మన జిల్లాలో యూరియా కొరత ఉందనే విషయం ఎక్కడా జరగలేదు. గత మూడు రోజులుగా 1300 మెట్రిక్ టన్నుల ఎరువులను అందించడం జరిగిందన్నారు యూరియా అనేది కేవలం నత్రజనిని మాత్రమేనిచ్చే కంపోనెంట్ అని.. యూరియాని సమతుల్య స్థాయిలోనే వాడాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో ఎరువులను ఎన్ని ఎకరాలకు ఎంత మోతాదు వాడాలి అనే అంశంపై క్షేత్ర స్థాయిలో రైర్హులకు అవగాహన కల్పించడం. జరుగుతోందన్నారు. కాగా జిల్లాలో యూరియా, సంబందిత ఎరువులకు ఎలాంటి కొరత లేదన్నారు. అలాగే.. ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకే ఎరువులను రైతులకు విక్రయించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్




తెలిపారు.

### చీనీలో రెండు నెలలుగా అనఫిషల్ సూట్ తొలగింపు...

జిల్లాలో మరో వారం తర్వాత ఉల్లి పంట అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం చీనీ పంట చివరి దశలో ఉందన్నారు. చీనీ పంట మార్కెటింగ్ విషయంలో రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. గత రెండు నెలలుగా అనఫిషల్ సూట్ అనేది జిల్లా మార్కెటింగ్ నుండే.. తొలగించడం జరిగిందన్నారు. రైతులు గ్రేడింగ్ మంచిగా చేసి యాక్షన్ చేస్తే మార్కెట్ లో మంచి డిమాండ్ తోపాటు.. రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు.

### యూరియా సరఫరాకు పోలీసు శాఖసహకారం...

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో యూరియా సరఫరాకు సంబంధించి.. పోలీసు శాఖ ప్రత్యేక సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రణాళికాబద్ధంగా ఎరువులు, విత్తనాల పంపిణీ కార్యక్రమాలను పర్యవేక్షించడం జరుగుతొందన్నారు. యూరియా కొరత ఉందంటూ.. సోషల్ మీడియాలో వచ్చే వదంతలను నమ్మవద్దని, అలాంటి తప్పుడు సమాచారం ఇచ్చే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎరువుల పంపిణీ సమయంలో పోలీసు, రెవెన్యూ యంత్రాంగం నుండి అన్ని రకాల భద్రతా చర్యలు చేపడుతోందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రా నాయక్, ఎపి మార్క్ ఫెడ్ డిఎం పరిమళ జ్యోతి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ ఉపాధ్యాయులకు డిఏ బకాయిలు నగదు ఎప్పుడో..?

## ఎస్‌టియు కలసపాడు అధ్యక్షులు చిన్నపురెడ్డి వెంకటరెడ్డి



**కలసపాడు. మేజర్‌న్యూస్:** సీపీస్ ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఏ బకాయిలు 2018 జులై, 2019 జనవరి సంబంధించిన బకాయిలు బిల్లులు పెట్టి ఆదాయ పన్ను చెల్లించినప్పటికీ ఇప్పటికీ సీపీస్ ఉద్యోగులకు చెల్లించాల్సినటువంటి అమౌంట్‌ను నగదు రూపంలో చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం చాలా దారుణం. ఇటీవల ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఉద్యోగులకు ఈ రెండు డిఏ లకు సంబంధించి 60 నెలల బకాయిలని వారికి చెల్లించటం జరిగింది. రాష్ట్రంలో మిగతా శాఖలలో పనిచేస్తున్నటువంటి సిపిఎస్ ఉద్యోగులకు చెల్లించలేదు. వారికి కూడా తక్షణమే ఈ బకాయిలు చెల్లించాలి. అలాగే పిఆర్‌సి బకాయిలు, పెండింగ్‌లో ఉన్నటువంటి 4 కరువు భత్యం బకాయిలను మొత్తం తక్షణమే చెల్లించి, కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చినటువంటి హామీలను నిలబెట్టుకోవాలని, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కలసపాడు మండలశాఖ అధ్యక్షులు చిన్నపురెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పంటల సాగుకు కావలసినంత ఎరువులు సరఫరా

### కమలాపురం డివిజన్ లో యూరియా కొరత లేదు
### ఉల్లికి రూ.1200 మద్దతు ధరతో కొనుగోలు కేంద్రం
### డీఏపీ ఆర్ఎస్కే లలో అందుబాటులోకి
### అవసరాన్ని మించి సరఫరా -ఏడిఏ నరసింహారెడ్డి..



**కమలాపురం మేజర్‌న్యూస్ :** డివిజన్ పరిధిలో యూరియా ఎటువంటి కొరత లేదని వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి అన్నారు, మంగళవారం కమలాపురంలోని తన కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో ఏడిఏ నరసింహారెడ్డి మాట్లాడుతూ కమలాపురం, వల్లూరు, వీరపునాయునిపల్లె, ఎర్రగుంట్ల మండలాల్లో మొత్తం 4,438 హెక్టార్లలో సాగు సాగుతున్నదని, ఇందులో 1,650 హెక్టార్లు వరి పంట ఉందని తెలిపారు, మన డివిజన్ పరిధిలో 500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైతే, ఇప్పటివరకు ప్రైవేట్ డీలర్లు - 172, అలాగే ఆర్ఎస్కేల ద్వారా - 782, మన గ్రోమోర్ కేంద్రాలు -100 మెట్రిక్ టన్నుల యూరియాను అందించమని తెలిపారు, ప్రస్తుతం చిన్నచెప్పలి, సంబటూరు కేంద్రాల్లో 20 మెట్రిక్ టన్నుల డీఏపీ వస్తుందని, త్వరలో ఇతర కేంద్రాల్లో కూడా అందుబాటులోకి వస్తుందని చెప్పారు, అవసరమైన రైతులు వినియోగించుకోవాలని సూచించారు, అలాగే కమలాపురం మార్కెట్ యార్డులో ఉల్లికి క్వింటాకు రూ.1200 మద్దతు ధరతో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు, ఇక్కడే గాని యూరియా కొరత ఇటువంటి సమస్య లేదని, రైతులకు అవసరమైన ప్రతి ఒక్కటి అందుబాటులోకి తెచ్చి ఇస్తున్నామని తెలిపారు, అలాగే రైతులు యూరియా అవసరాన్ని బట్టి వాడాలని, అవసరాన్ని మించి యూరియా వాడితే పంట నష్టం జరుగుతుం దని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# ఎమ్మెల్యే ఆదేశాలతో నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని రేకలకుంట పంచాయతీ గొల్లపల్లె గ్రామంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాలతో టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సూచనల మేరకు టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నూతన విద్యుత్ లైన్ ల ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు ఓబయ్య, కొండయ్య, లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి రథోత్సవం



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి నిప్పు తెచ్చిన శ్రీ కనుమ పోలేరమ్మ ఆలయం వద్ద ప్రతి ఆదివారం, శుక్రవారం,మంగ్లవారం రోజున శ్రీ అమ్మవారి గుడి చుట్టూ శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారిని ఊరేగింపుగా రథోత్సవాన్ని నిర్వహిస్తున్నామని మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులందరూ ఉపయోగించుకొని శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారి ఆశీస్సులు పొందగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ పూజారి, సిబ్బంది చిన్న సుబ్బారాయుడు, భక్తులు తది తరులు పాల్గొన్ని రథోత్సవంను జయప్రదం చేశారు.

# యూరియా కొరత లేదు

### సరిపడా వాడితే పోషకం- అధికమైతే నష్టం
### వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** యూరియా కొరత లేదు, పంటకు సరిపడా యూరియా వాడితే పోషకం, అధికమైతే నష్టమని మండల వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పొలం పిలుస్తోంది భాగంగా దాసర పల్లి గ్రామంలో కార్యక్రమం నిర్వహిస్తూ మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో దువ్వూరు మండలంలో వరి మొక్కజొన్న పసుపు ఉల్లి మినుము మరియు ఉద్యాన పంటలు రైతులు సాగు చేసి ఉన్నారు,దువ్వూరు మండలంలో ఖరీఫ్ సాగు మొత్తం 13500 ఎకరాలు, ప్రస్తుతం యూరియా 985 టన్నులు మండలానికి సరఫరా చేసి ఉన్నారు. ఇందులో రైతు సేవా కేంద్రాల ద్వారా 336 మెట్రిక్ టన్నులు సరఫరా చేసి ఉన్నారు ఎకరాకు రెండు బస్తాలు అనగా 90 కేజీలు చొప్పున వేసుకున్న మనకు 90 శాతం పంటలకు యూరియా సరఫరా చేసినాము కానీ కొంతమంది రైతులు అవగాహన లేకుండా మోతాదుకు మించి యూరియా వాడడం వల్ల పంటలకు పురుగులు, తెగులు ఎక్కువ అయి పంట లో పురుగులు మరియు తెగులు నివారించడానికి పెట్టుబడి ఖర్చు ఎక్కువవుతుందిని తెలిపారు. కావున రైతన్నలందరూ గమనించి పంటకు సరిపడా యూరియా అనగా 90 కేజీలు ఎకరాకు వాడవలెను, పై పాటుగా నానో యూరియాను ఎకరాకు అర్ధ లీడర్ చొప్పున పిచికారి చేసుకోవలెను అవసరం మేరకు రైతులకు కావలసిన యూరియా ఇంకా సరఫరా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు జెరుష ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# .మార్కెట్ యార్డ్ లో రైతులకు ఎటువంటి సమస్య తలెత్తకుండా చూడాలి

### మార్కెట్ యార్డ్ అధికారులతో బిటెక్ రవి భేటీ



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మార్కెట్ యార్డు లోని వ్యాపారస్తులతో మరియు హార్టికల్చర్ అధికారులతో మార్కెట్ యార్డ్ అధికారులతో ప్రత్యేకంగా భేటీ అయి రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బీటెక్ రవి మరియు పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్గా ఎన్నికైన గడ్డం అమర్నాథ్ యాదవ్ , సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి రామసూరా రెడ్డి , మరియు సింహాద్రిపురం మాజీ జడ్పిటిసి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యాపారస్తులు పులివెందుల మార్కెట్ యార్డుకు ఎంట్రీ గేటు కావాలని కోరడంతో. అప్పటికి అప్పుడే బీటెక్ రవి హామీ ఇచ్చి ఇంటర్ గేటు మరియు ఆర్చ్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ మార్కెట్ యార్డులో రైతులకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, మార్కెట్ యార్డ్ అధికారులు మార్కెట్ యార్డ్ లో ఏర్పడే చిన్న చిన్న సమస్యలు సత్వరమే పరిష్కార మార్గం చూపే విధంగా చర్యలు చేపట్టాలని వారికి పలు సూచనలు సలహాలు అందిస్తూ రైతుల నుండి ఎటువంటి కంప్లైంట్ రాకుండా చూసుకోవాలని సూచిస్తూ, రైతులకు కుటుంబ ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ల్యాబ్ లను తనిఖీ చేసిన అర్బన్ వైద్యాధికారి



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో ఉన్న మెడికల్ ల్యాబ్ లను అర్బన్ వైద్య అధికారి డాక్టరు శ్రీనాథ్ రెడ్డి మంగళవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ల్యాబ్ లో ఉన్న రికార్డులను విద్యార్హత సర్టిఫికెట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ల్యాబ్ లను నిర్వహించాలని అన్నారు. మెడికల్ నివేదికలకు అధిక రుసుము వసూలు చేయకూడదని అలా చేస్తే ల్యాబ్ లను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఓబులేసు పాల్గొన్నారు.

# డిపిఓ హామీతో సమ్మె విరమణ

**వేంపల్లె మేజర్ న్యూస్:**

స్థానిక పంచాయతీలో పనిచేస్తున్న వివిధ కార్మిక సిబ్బంది గత ఆరు రోజుల నుంచి సమ్మె చేస్తున్న నైపధ్యంలో డిపిఓ రాజ్యలక్ష్మి స్పందించి తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమ్మె కారణంగా వేంపల్లెలో ఎక్కడ చూసినా చెత్త చెదారం కుప్పలు కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. దోమలు, పందుల బెడదతో రోగాల బారిన పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మంగళవారం డిపిఓ రాజ్యలక్ష్మి, డిఎల్పిఓ రమాదేవి వేంపల్లెకు విచ్చేసి, ఆయా కార్మిక సిబ్బందితో చర్చలు జరిపారు. తమకు రావాల్సిన జీతాలు చెల్లిస్తామని, వెంటనే సమ్మె విరమించి విధుల్లోకి చేరేలాని సూచించారు. అలాగే తమ పిఎఫ్, ఇతర పెండింగ్ బకాయిలు కూడా పరిష్కరించాలని డిపిఓకు సిబ్బంది కోరారు. వీటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని డిపిఓ హామీ ఇచ్చారు. తమ వేతనాలు జమ కానీ పక్షంలో తిరిగి సమ్మె చేస్తామన్నారు.



## మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టడమే వైసీపీ కౌన్సిలర్ల అజెండా

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కేవలం మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టడమే వైసీపీ కౌన్సిలర్ల అజెండా అని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆరోపించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టాలని వైసీపీ కౌన్సిలర్లు ప్రయత్నిస్తున్నారని, గతంలో కూడా మున్సిపల్ కూరగాయల మార్కెట్ ను గతం కన్నా అధికంగా వేలంలో దక్కించుకున్నా కేవలం మున్సిపాలిటీకి ఆదాయం రాకూడదనే ఉద్దేశ్యంతోనే ఆ టెండర్ ను అమలులోకి రాకుండా చేశారని, ప్రస్తుతం 2 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే ఎగ్జిబిషన్ అంశం అజెండా లో వుంటే సభ జరగకుండా చేశారని విమర్శించారు. పరిపాలనా విధుల నిమిత్తం వచ్చిన కమిషనర్ ను పదేపదే క్షమాపణ కోరడం తగదన్నారు. కమిషనర్ సంజాయిషీ చెప్పినా వినకపోవటం దారుణమన్నారు. తాము మాత్రం నిబద్ధతతో ఎగ్జిబిషన్ టెండర్ ను నిబంధన ప్రకారం నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే సంపూర్ణ పారిశుధ్యం సాధ్యం

### డిప్యూటీ ఎంపిడిఓ సురేష్ బాబు



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** గ్రామాలలో ప్రజల సహకారంతోనే సంపూర్ణ పారిశుధ్యం సాధ్యం అవుతుందని డిప్యూటీ ఎంపీడీవో గంగనపల్లి సురేష్ బాబు అన్నారు.మండలంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో మంగళవారం సిఆర్పిలకు రెండు రోజుల శిక్షణ తరగతులలో భాగంగా తడి పొడి చెత్త పై అవగాహనపై శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రైనర్లు రాజవర్ధిని, గురువేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి 40-50 కుటుంబాలకు ఒక కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ సిఆర్పిలను కేటాయించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ముఖ్యంగా శిక్షణ పొందిన సిఆర్పిలు క్షేత్రస్థాయిలో డ్వాక్రా మహిళలకు తడి పొడి చెత్త విభజన ఏవిధంగా వేరు చేయాలి,ఈ వ్యర్థాలు ఎలక్ట్రానిక్ వస్తువులను రీసైకిల్ ద్వారా వేరు చేయాలి,తడి పొడి చెత్త నుంచి ఎరువులు ఎలా తయారు చేయాలి,గ్రామంలో ఇంటింటికి చెత్త సేకరణ ఎలా చేయాలి,వ్యర్థ పదార్థాలతో ఎలా సంపద సృష్టించాలి,హానికర వస్తువులను ఎలా రీసైకిలింగ్ చేయాలి వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు.ప్రతి 1,000 మందికి శిక్షణ పొందిన సిఆర్పీ ద్వారా గ్రామాల్లో అనుకున్న లక్ష్యాలను నెరవేర్చగలిగితే 5000 రూపాయలు అదనంగా బహుమతి రూపంలో ఇవ్వడం జరుగుతుందన్నారు.శిక్షణ పొందిన క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ గ్రామాలలో తడి పొడి చెత్త పై డ్వాక్రా మహిళలలో అవగాహనా కల్పించి చైతన్యం తీసుకురావాలన్నారు.శిక్షణ తీసుకున్న సీఆర్పీలు తమవంతు బాధ్యతగా కృషి చేయాలన్నారు.డ్వాక్రా మహిళలను చైతన్యపరిచి తద్వారా లక్ష్యాలను నెరవేర్చి బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని పలు వీధులను సందర్శించి సిఆర్పిల ద్వారా తడి పొడి చెత్త పై మహిళలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, సీకే దీన్నే,ఖాజీపేట,సిద్ధవటం, వల్లూరు మండలాలకు చెందిన సిఆర్పిలు,పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి,పంచాయతీ కార్యదర్శులు,హరిత రాయబారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా వైసిపి నిరసన ర్యాలీ

### రైతుని నిట్టనిలువునా దగా చేస్తున్న కూటమి ప్రభుత్వం
### రైతు పండిస్తున్న ప్రతిపంట గిట్టుబాటు ధర రాక అప్పుల ఊబిలో రైతు
### బ్లాక్ మార్కెట్లోకి తరలివెలుతున్న యూరియాను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు ఇవ్వాలి






**పులివెందుల, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఉన్నటువంటి రైతులకు యూరియాను కూడా సక్రమంగా అందించలేని ప్రభుత్వం బ్లాక్ మార్కెట్లోకి తరలి వెలుతున్న యూరియాను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు ఇవ్వాలి అరటి, చీని, ఉల్లి,వరి కనీస మద్దతు ధర కల్పించకుండా రైతుల సమస్యలను రైతుల కష్టాలను గాలి వదిలేసిన ఈ కూటమి ప్రభుత్వానికి నిరసనగా, అన్నదాతలకు అండగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల పాత ఎమ్మెల్యే ఆఫీస్ నుంచి ఆర్డిఓ ఆఫీస్ వరకు అన్నదాతకు అండగా నిరసన ర్యాలీ వైకాపా నాయకుడు వైయస్ మనోహర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, నియోజకవర్గం వైసీపీ శ్రేణులు, వైసిపి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులు మాట్లాడుతూ ప్రతి ఏడాది వ్యవసాయానికి పెట్టుబడి కింద ప్రతి రైతుకు 20,000 ఇస్తానన్న పెట్టుబడి సాయం అందలేదు ఏ ఒక్క రైతుకు ఇచ్చిన దాఖలాలు లేవు. రైతుకు ఇన్సూరెన్స్ గాని, సబ్సిడీలు గాని ఎటువంటి సాయం చేయకుండా రైతుని నిట్టనిలువునా దగా చేస్తున్న ఈ కూటమి ప్రభుత్వాన్ని రైతుల తరపున వైఎస్ఆర్సిపి ఎప్పుడు ఎండగడుతూనే ఉంటుంది. ఈరోజు రైతు పండిస్తున్న ప్రతిపంట గిట్టుబాటు ధర రాక పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు అంతేకాకుండా రైతులు దళారుల చేతిలో మోసపోతూనే ఉన్నారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు వైఎస్ఆర్సిపి పోరాడుతూనే ఉంటుంది. ఈ కార్యక్రమంలో పులివెందుల తాలూకా మున్సిపల్ కౌన్సిలర్లు, కోడి రమణ, పార్నపల్లి కిషోర్, ఇతర వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్స్, జడ్పిటిసిలు, ఎంపీపీలు, రైతన్నలకు మద్దతుగా వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతే జీవన ప్రగతికి నాంది

### దువ్వూరు ఎస్ బిఐ మేనేజర్ వి. శ్యామ్




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఆర్థిక సైబర్ నేరాలకు తక్షణ అడ్డుకట్టు వేసేందుకు ప్రతి ఒక్కరూ 1930 టోల్‌ఫ్రీ నెంబర్ పై అవగాహన పెంపొందించుకోవాలని దువ్వూరు భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజర్ వి.శ్యామ్ పిలుపునిచ్చారు. స్థానిక కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంనందు ,హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో, రిజర్వ్ బ్యాంక్ వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం అనేక విధాలుగా ఆర్థిక సైబర్ నేరాలు జరుగుతున్నాయని, ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణ నియంత్రణ చేసేందుకు 1930 టోల్ ఫ్రీ నెంబర్ను వినియోగించుకుని, ఆర్థిక సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. విద్యార్థులు బ్యాంక్ అందిస్తున్న సేవలను వినియోగించుకుని ఉన్నతమైన చదువులు చదివి, జీవితంలో స్థిరపడాలని తెలియని లింకులు ఓపెన్ చేయరాదని ఓటిపీలు షేర్ చేయరాదని ఫిషింగ్ కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు యం.మల్లీశ్వరి మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తుల నుంచి ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీలు ఆధార్ నెంబర్లు చెప్పరాదని అలాగే గుర్తుతెలియని యాప్ లను డౌన్లోడ్ చేయరాదని, ఆమె హెచ్చరించారు. హెడ్స్ సంస్థ అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ తమ సంస్థ సైబర్ ఆర్థిక నేరాల పట్ల జాగ్రత్త వహించాలని రిజర్వ్ బ్యాంక్ వారి సహకారంతో విస్తృత ప్రచారం, మరియు అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.తామఅందించె కరపత్రాలు పోస్టర్లను పదిమందికి పంచిపెట్టి సమాజాన్ని మేల్కొల్పాలని ఆయన సూచించారు. హెడ్స్ కోఆర్డినేటర్ ఉదయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తతో పాటు చదువులో రాణించి ఉన్నతమైనటువంటి లక్ష్యాలను చేరాలని స్కిల్స్ ని డెవలప్ చేసుకోవాలని సూచించారు.రాటా సంస్థ కళాబృందం ఎం. రాఘవేంద్ర బాబు వై. సుధాకర్ చక్కటి జానపద గీతాలతో ఇంద్రజాల ప్రదర్శనలతో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సైబర్ నేరాల గురించి అదే విధంగా బ్యాంక్ అందిస్తున్న సేవలు గురించి ఆర్బిఐ గురించి తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తహీనతను నివారించాలంటే పోషకాహారం తీసుకోవడం తప్పనిసరి..!

### తోట్టిగారిపల్లెమెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. రాజేష్



బద్వేల్ రూరల్, మేజర్‌న్యూస్: మనుషులలో రక్తహీనతను నివారించాలంటే పోషకాహారం తీసుకోవడం తప్పనిసరని తొట్టిగారిపల్లె మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. రాజేష్ తెలిపారు. బద్వేల్ మండలం తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం డాక్టర్ జి. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ ప్రోగ్రామ్ జరగడమైనది.ఈ ప్రోగ్రాం నందు డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ మరియు కాన్పు సమయంలోను ఏదైనా చిన్నచిన్న రుగ్మతలు ఉన్నా 108 వాహనము ఉపయోగించుకొని ఆస్పత్రులకు రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది పేర్కొనడమైనది, ఈ కార్యక్రమంలో పోషకాహారం గురించి ఆసుపత్రుల్లో జరుగు కాన్పుల విషయాలను గురించి జననీ సురక్ష ప్రోగ్రాం జననీ శిశు సురక్ష ప్రోగ్రామ్ గురించి వాటి యొక్క ఆవశ్యకతను గురించి గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడమైనది అదే విధంగా అంగన్వాడి సెంటర్లో ఇచ్చినటువంటి పోషకాహారము ఏ.ఎన్.ఎం గారి ఇచ్చినటువంటి ఐరన్ మాత్రలు ఉపయోగించుకొని రక్తహీనత లేకుండా చూసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొన్నది, ప్రతి నెల 9వ తారీఖున తొట్టిగారి పల్లె నందు స్త్రీ వ్యాధి నిపుణుల చేత ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించి ఉచిత రక్త పరీక్షలు ఉచిత వైద్యము చేయబడునని గర్భిణీ స్త్రీలకు వివరించడమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్టరీత్య నేరము కావున ఆడపిల్లలను పుట్టిద్దాం ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం ఆడపిల్లను రక్షిద్దాం అనే నినాదంతో గర్భిణీ స్త్రీలు అందరికీ లింగ నిర్ధారణ చట్టం పై అవగాహన కల్పించారు. అనంతరము బద్వేల్ సంజీవిని ప్రైవేట్ హాస్పిటల్ స్త్రీ నిపుణుల ద్వారా ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించి గర్భిణీ సమయములో చేసుకొనవలసిన జాగ్రత్తలు ఆస్పత్రుల యొక్క ప్రాముఖ్యతను గురించి, వివరించారు.ప్రతి గర్భిణీ స్త్రీలకు రక్తపరీక్షలు చేయడమైనది.ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.రాజేష్ కుమార్,డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య విలేజి హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఏ. ఎన్. యం లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించండి

### పారిశుధ్య సమస్య లేకుండా చర్యలు తీసుకోండి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్థానిక పంచాయతీలో నెలకొన్న వివిధ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని వాసవి బ్లడ్ బ్యాంక్ అధ్యక్షుడు పుల్లగూర అరవింద్ కోరారు. మంగళవారం వేంపల్లెలోని పంచాయతీ కార్యాలయంలో డిపిఓ రాజ్యలక్ష్మికీ వినతిపత్రం అందజేశారు. గత ఆరు నెలలుగా రెగ్యులర్ ఇఓ లేనందున, పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య, వాటర్ స్కీమ్ సిబ్బంది వేతనాలు చెల్లించలేదని, దీంతో పారిశుధ్య కార్మికులు సమ్మె చేస్తున్నారన్నారు. ఈ విషయంపై చొరవ చూపి వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే దసరా ఉత్సవాలు రానున్న నైపథ్యంలో సంబంధిత చర్యలు తీసుకోవాలని, పారిశుధ్య, తాగునీటి సమస్య లేకుండా చూడాలని విన్నవించారు. అనంతరం డిపిఓ మాట్లాడుతూ త్వరలోనే రెగ్యులర్ ఇఓ నియామకం చేపడుతామని, వివిధ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు.

## ఎపిజిబి ఆద్వర్యంలో డ్వాక్రా మహిళల కోసం మెగా ఋణ మేళా బ్యాంకు లింకేజీ కార్యక్రమం



**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం లోని స్థానిక వేముల లో ఉన్నటువంటి శ్రీ శక్తి భవన్ నందు ఎపిజిబి ఆద్వర్యం లో డ్వాక్రా మహిళల మెగా ఋణ మేళా బ్యాంకు లింకేజీ కార్యక్రమాన్ని వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు,ఎపిజిబి బ్యాంక్ మేనేజర్ జయచంద్ర, ఫీల్డ్ ఆఫీసర్ నంద కిషోర్ రెడ్డి ఆద్వర్యం లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్షిక రుణ ప్రణాళిక ప్రకారం డ్వాక్రా మహిళల జీవనోపాదుల మెరుగుదలకు 2 కోట్ల 50 లక్షల రుణాలు మంజూరూ చేయడం హర్షనీయం అన్నారు. రుణాలు పొందిన డ్వాక్రా మహిళలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్దేశించిన ఒక కుటుంబం ఒక పారిశ్రామిక వేత్త కార్యక్రమాన్ని విజయవంతం చేసేటందుకు దోహదపడుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వేముల శాఖ మేనేజర్ జయచంద్ర మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లెస్తే మరిన్ని ఎక్కువ రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఏపీజీబీ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ నంద కిషోర్ రెడ్డి మాట్లాడుతూ సంఘ సభ్యుల ఆర్థిక అభ్యుదయం కోసం బ్యాంకులు సహకరిస్తున్నాయని తీసుకున్న అప్పులు సక్రమంగా చెల్లించాలని కోరారు. తదనంతరం డ్వాక్రా మహిళలకు 2 కోట్ల 50 లక్షల రూపాయల సంఘం ఖాతాల నుండి వ్యక్తి గత ఖాతా లకు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్లు జ్యోతి జైపాల్, కోన హరికృష్ణ, గంగరాజు, నాగేశ్వరి మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్ చిన్న రెడ్డి, గ్రామ సమాఖ్య అసిస్టెంట్లు డాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పిఎంఎస్ఎం ద్వారా గర్భిణులకు చికిత్స

కలసపాడు, మేజర్‌న్యూస్ : మంగళవారం కలసపాడు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శైలజ డాక్టర్ సాయి తేజ ఆధ్వర్యంలో జరపడమైనది ఈ కార్యక్రమమునకు రాంమోహన్ హాస్పిటల్ స్త్రీ వ్యాధి నిపుణులైన డాక్టర్ అఖిల గర్భిణీ స్త్రీలను అందర్నీ పరీక్షలు చేసి కష్టతరమైన గర్భిణీ స్త్రీలను పై హాస్పిటకు రెఫరల్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కంభంపాటి సాయి తేజ మరియు డాక్టర్ యన్ సి శైలజ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకట సుబ్బమ్మ, ఏఎన్ఎమ్స్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు యూరియా, విత్తనాలు అందుబాటులో లేకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనం..!

### బద్వేల్ ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే సుధా






**బద్వేల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు యూరియా, విత్తనాలు అందుబాటులో లేకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన వైఫల్యానికి నిదర్శనం అనిబద్వేల్ ఎమ్మెల్సీ గోవిందరెడ్డి. బద్వేల్ ఎమ్మెల్యే సుధా సంయుక్తంగా తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు యూరియా, విత్తనాలు అందుబాటులో లేకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ఆర్థిక సాయాన్ని అందించకపోవడంపై తీవ్రంగా స్పందించిన మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మంగళవారం అన్నదాత పోరుకార్యక్రమాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం చేపట్టింది. బద్వేలు పట్టణంలో నాలుగు రోడ్ల కూడలిలోని జడ్పీహెచ్ స్కూల్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రస్తుత కోటమి ప్రభుత్వంలో బ్లాక్ మార్కెట్‌కి తరలిపోతున్న యూరియాను అడ్డుకోవాలి, రైతులకు సరిపడే ధరలకే యూరియా అందుబాటులోకి తీసుకురావాలి, గిట్టుబాటు ధరలు కల్పించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ ర్యాలీలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ , రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి పాల్గొని ఆర్డీవో చంద్రమోహన్ వినతిపత్రం అందజేశారు. నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి , ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ మాట్లాడుతూ రైతులు సంక్షోభంలో ఉంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబుకు గానీ, వ్యవసాయ మంత్రిగా అచ్చెన్నాయుడుకు గానీ ఏ మాత్రం చీమకుట్టినట్టయినా లేదని. రైతులు ఎరువుల కోసం క్యూలో నిలబడితే దాన్ని బఫే భోజనంతో పోల్చిన అచ్చెన్నాయుడు అసలు మంత్రి పదవిలో కొనసాగేందుకు అర్హుడేనా అని వారు విమర్శించారు. రైతులు ఇబ్బందులు ఉంటే ఆయనకు భోజనం గుర్తుకు రావడం దౌర్భాగ్యం. చేసిన తప్పిదాలకు లెంపలేసుకుని రైతులకు క్షమాపణలు చెప్పాల్సింది పోయి, కష్టాలు వారిపట్ల మానవత్వం చూపించాల్సింది పోయి. ఇంకా అవమానపరచడం దారుణం. రాష్ట్రానికి వచ్చిన ఎరువుల్లో అధికభాగం ప్రైవేటుకు మళ్లించడం వల్లే ఈ సమస్య వచ్చిందని అచ్చెన్నాయుడే స్వయంగా చెప్పడం మన దౌర్భాగ్యమన్నారు. సహజంగా రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను 50 శాతం ప్రభుత్వం ఆధీనంలోని మార్క్ ఫెడ్ కు 50 శాతం ప్రైవేటుకు కేటాయిస్తారు. ఈ ఎరువులను మార్కెట్ యార్డుల ద్వారా, పీఏసీఎస్ లు, ఎఫ్పీఓల ద్వారా పంపిణీ చేస్తారు. ప్రైవేటుకు కేటాయించన ఎరువులను ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు పంపిణీచేస్తారు. పద్ధతి ప్రకారం ఇలా జరగుతుంది. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అలాకాకుండా, మార్క్ ఫెడ్ కు ఇవ్వాల్సిన 50శాతం ఎరువులను తగ్గించి, ప్రైవేటుకు కేటాయించడం అత్యంత దుర్మార్గంఅన్నారు.
ప్రైవేటు వ్యక్తులకు సరఫరా చేసేందుకు ఇచ్చిన యూరియాను బ్లాక్ చేసి, బస్తా రూ.270 ఉంటే, దాన్ని రూ.450-600కు అమ్ముతున్నారు. అంటే ఒక్కో బస్తామీద రూ.200 నుంచి రూ.300 వరకూ అధికం. రైతుల్ని పీల్చి పిప్పి చేసి, అధిక ధరలకు యూరియాను అమ్మి వసూలుచేసిన ఆ సొమ్ము ఎవరి జేబులోకి చేరిందిఅన్నిఅన్నారు. ఏటా 6-7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వినియోగం ఉంటుంది. ఇందులో ప్రైవేటుకే ఎక్కువ పోయింది. అంటే ఒక్కో బస్తామీద రూ.200-300 వేసుకుంటే.. వీళ్లు రైతుల్ని పిండేసి ఎంత సంపాదించారో అర్థం చేసు కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.దాదాపుగా రూ.250 నుంచి రూ.300 కోట్ల వరకూ స్కాం చేశారు.వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇద్దరూ కూడా రాష్ట్రంలో ఎరువుల కొరతలేదని, గతంలో కన్నా ఎక్కువే ఇచ్చామని చెప్తున్నారు. గతంలో కన్నా యూరియా సహా ఎరువులు ఇస్తేరైతులకుఎందుకుదొరకడంలేదుఅన్నారు.సాగు విస్తీర్ణం కూడా ఈ ఖరీఫ్ సీజన్లో తగ్గినప్పుడు, ఎరువుల లభ్యత ఎందుకు లేదు వారు విమర్శించారు.పై రెండు విషయాలను చూస్తే ఎరువులను బ్లాక్ తరలించి సొమ్ము చేసుకయున్నారని సులభంగా అర్థం చేసుకోవచ్చు. సమస్య ప్రైవేటు వ్యక్తుల నుంచి వస్తుందని అనుకున్నప్పుడు వెంటనే ప్రభుత్వ విభాగమైన మార్క్ ఫెడ్ కు కేటాయింపులు ఎందుకు చేయలేదుఅన్నారు. గత ప్రభుత్వంలో పెట్టిన గ్రామ, వార్డు సచివాలయాలు, ఆర్బీకేల సిబ్బంది ప్రతి గ్రామలోనూ ఉన్నారు కదా వారి సేవలను ఎందుకు వాడుకోలేదుఅన్నారు.గతంలో మేం చేసినట్టుగా, ఆర్బీకేల ద్వారా ఎరువుల పంపిణీ ఎందుకు చేపట్టలేదు వారు తీవ్రంగా ఖండించారు.రైతులకు ఎరువులు అందించడంలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారు. యూరియా బస్తాలు బస్తాలుగా బ్లాక్ మార్కెట్ కు తరలిపోతుంటే కళ్ళు మూసుకున్నారు. ఎరువులు దొరక్క రైతు పంటను పాడుచేసుకోవాల్సిన దుస్థితి రావడం... చంద్రబాబు పాలనలో జరిగిన ఘోర వైఫల్యంఅన్నారు. ఎరువులను టీడీపీ వాళ్లే దారి మళ్లించి అధిక ధరకు అమ్ముకుంటున్నారు. మరోవైపు ప్రైవేటు వ్యాపారులు నల్ల బజారుకు తరలించి, వాటిని బ్లాక్ చేస్తున్నారు. అక్రమ నిల్వలపై తనిఖీలు లేవు. ఎవ్వరి మీదా చర్యలు లేవు. చంద్రబాబుకు ఓటేస్తే భవిష్యత్తుకు గ్యారంటీ అన్నారు. కానీ, రైతులకు గతంలో సులభంగా దొరికే యూరియా బస్తా కూడా ఇవ్వలేకపోతున్నారు. ఇంత అధ్వానంగా ప్రభుత్వాన్ని నడుపుతారా? బస్తా యూరియా కోసం రోజుల తరబడి రైతులు క్యూల్లో నిలబడే దారుణపరిస్థితిని తీసుకొచ్చారు. మరోవైపు పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు లబోదిబో మంటున్నారు. పరిస్థితులు ఇంత దారుణంగా ఉన్నా చంద్రబాబులో కనీస చలనం కలగడం లేదు.వరుసగా పంటల ధరలు పతనమవుతున్నా, ఈ రెండేళ్లలో వరి, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్క జొన్న, సజ్జ, రాగులు, అరటి, చీనీ, కోకో, పొగాకు, ఉల్లి ధరలు పడిపోయి రైతులుఆత్మహత్యలకు పాల్పడుతున్నా, చిత్తశుద్ధితో ఏరోజూ రైతును మీ ప్రభుత్వం ఆదుకోలేదు. మేం ఏర్పాటు చేసిన ధరల స్థిరీకరణ నిధికి ఎగనామం పెట్టారు. దీనికింద రూ.7,802 కోట్లు ఖర్చు చేసి మేం రైతులకు తోడుగా నిలబడితే మీరు ఆ విధానానికి మంగళం పాడారు.మొదటి ఏడాది ఎగ్గొట్టారు. రెండేళ్లకు కలిపి రూ.40 వేలు ఇవ్వాల్సి ఉంటే ఇచ్చింది రూ.5 వేలు మాత్రమే. అది కూడా సుమారు 7 లక్షల మంది రైతు కుటుంబాలకు ఎగ్గొట్టారు.రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. యూరియా సహా ఎరువుల కొరత లేకుండా చూడాలి. రైతుల చెంతకే వాటిని చేర్చాలి. బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలి. ఎరువులను పక్కదోవ పట్టలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి. సహా పంటలకు గిట్టుబాటు ధర అందించాలి. ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి అందరికీ వర్తింపజేయాలి. వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల రైతులకు వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని వైయస్సార్ సీపీ డిమాండ్ చేస్తోంది.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీలో 95 మంది గత ఆరు సంవత్సరాల నుండి. కోవిడ్ కార్మికులగా పనిచేస్తున్న వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. మంగళవారం వారు ఈ విషయమై శాసనసభ్యులు నంద్యాల వరదరాజు రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కోవిడ్ కార్మికులకు కోవిడ్ టైంలో విధులకు తీసుకున్నారని, అప్పుడున్న ధరలను బట్టి. రోజుకో కూలి 400 రూపాయలు నిర్ణయించారని, కానీ ప్రస్తుతం నిత్యవసర సరుకులు ధరలు అన్ని రెట్టింపు అవ్వడం వలన ఇప్పుడున్న ధరలకు అనుకూలంగా రోజుకు కూలి 570 రూపాయలు ఇవ్వాలని ఉందని, కానీ కమిషనర్ అమలు చేయడం లేదని వివరించారు. అలాగే కార్మికులకు సంవత్సరం దాటిపోయిన ఇంతవరకు పనిముట్లు గాని కొబ్బరి నూనె సబ్బులు యూనిఫామ్ ఇవ్వలేదని, గతంలో మార్కెట్లో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోవిడ్ కార్మికులు యూనియన్ గౌరవాధ్యక్షులు సాల్మోను, అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి మేరి బాబు, రాజకుమార్, కమిటీ సభ్యులు. ప్రసన్న, దావీదు, శివ, ప్రవీణ్, జై సింహ, శికామణి, నరసింహులు, ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు అపోహ పెట్టుకోవద్దు గ్రేడింగ్ విధానం అమలు చేస్తాం

### రైతులు ఎవరు అధైర్యపడొద్దు -అండగా ఉంటాం : బీటెక్ రవి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మార్కెట్ యార్డ్‌లో రైతు సమస్యల పై రైతులు ఎవరు అధ్యయపడవద్దు మీకు న్యాయం చేసే విధంగా అండగా నిలుస్తానని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మార్కెట్ యార్డులో రైతుల సమస్యల పట్ల స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరికి మార్కెట్ యార్డ్ లో వ్యాపారస్తులకు రూములు ఇస్తాం చిన్న కుప్ప పెద్ద కుప్ప అనే తేడా ఏమీ ఉండదు రైతులు ఆ అపోహ పెట్టుకోవద్దు గ్రేడింగ్ విధానం అమలు చేస్తున్నాం రైతులను ఏ ఒక్క వ్యాపారస్తుడు బలవంతం పెట్టదు రైతు ఇష్ట ప్రకారమే గ్రేడింగ్ ఉంటుంది..మార్కెట్ ధరలు హెచ్చుతగ్గులు సాధారణమే ఉదాహరణకు ఒక రోజు 30 వేలు ఉంటే మరుసటి రోజే 20 వేలకు పడిపోతుంది వ్యాపారస్థులు రైతులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు పోవాలి. మీకు అన్ని విధాలా అండగా ఉంటాం అని రైతులకు ఏ సమస్య తలెత్తిన అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. పులివెందుల మార్కెట్ ను తెచ్చింది వైసీపీనే ఆయన కూడా మేము దానిని కంటిన్యూ చేస్తున్నాం రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బీటెక్ రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ వంగల శశి భూషణ్ రెడ్డి సింహాద్రిపురం మాజీ జడ్పీటిసి పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి పులివెందుల, సింహాద్రిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్లు రామసురా రెడ్డి, గడ్డం అమర్నాథ్ యాదవ్ కూటమి నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డిపిఓతో తులసిరెడ్డి చర్చలు

### పంచాయతీకి రెగ్యులర్ ఇఓ నియమించండి
### పారిశుధ్య, వాటర్ స్కీమ్ సిబ్బందికి వేతనాలు చెల్లించండి
### పంచాయతీపై ప్రత్యేక దృష్టి సారించండి



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** గత ఆరు నెలలుగా పంచాయతీకీ రెగ్యులర్ ఇఓ లేరని, పంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య, వాటర్ స్కీమ్ సిబ్బందికి వేతనాలు చెల్లించని కారణంగా సమ్మె చేస్తున్నారని, దీంతో ఎక్కడ చూసినా మురికి కుప్పలుగా దర్శనమిస్తున్నాయని, పంచాయతీపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారిణి రాజ్యలక్ష్మిని కోరారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయానికి విచ్చేసిన డిపిఓతో తులసిరెడ్డి చర్చించారు. అంతకు ముందు తమకు న్యాయం చేయాలని, తమ పెండింగ్ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ పంచాయతీ కార్యలయం ముందు ఆయా సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. వీరికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ధృవకుమార్ రెడ్డి మద్దతు తెలిపారు. మురికి కుప్పాలా తయారైన వేంపల్లె ని కాపాడాలని, కార్మిక సిబ్బందికి జీతాలు చెల్లించి, వెంటనే విధుల్లోకి చేరేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయనతో పాటు ఏఐటియూసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి.బాదుల్లా, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజీ వీరికి మద్దతు తెలిపారు. అనంతరం జీతాలు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని, వెంటనే విధుల్లోకి చేరాలని డీపిఓ రాజ్యలక్ష్మి, డివిల్పిఓ రమాదేవి సిబ్బందికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డి రామ్మోహన్ రెడ్డి, టిడిపి నేత షబ్బీర్, మాజీ కోఆప్షన్ సాదక్ వలి తదితరులు పాల్గొన్నారు.

# బి.మఠం మహా గురుకుల పాఠశాలలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వై,రాహుల్



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారి మఠంలోని తోట్లపల్లి గ్రామం సమీపంలో ఉన్న అంబేద్కర్ మహా గురుకుల పాఠశాలను భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది, విద్యార్థులకు మౌలిక సదుపాయాలు లేక అనారోగ్యానికి వ్యాధులకు గురవుతున్నారు, విద్యార్థులకు సరైన సదుపాయాలు కల్పించడంలో జిల్లా అధికారులు స్థానిక అధికార ప్రతినిధులు విఫలమయ్యారని కావున వెంటనే గురుకుల పాఠశాలలో ఉన్న సమస్యల పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రాహుల్ మండల అధ్యక్ష కార్యదర్శులు అరవింద్, రాజశేఖర్ మాట్లాడుతూ. మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారి మఠం మండలం తోట్లపల్లి గ్రామం సమీపంలో ఉన్న మహా గురుకుల పాఠశాలలో 700కు పైగా విద్యార్థులు చదువుతున్నారు, వారికి భోజనశాలలో సరైన మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు అనారోగ్యాలకు గురవుతున్నారు, విద్యార్థులకు సరైన భోజనం లేక భోజనంలో నాణ్యత లేక విద్యార్థులు భోజనాన్ని తినలేక దానిని చెత్త డ్రమ్ములో వేసే పరిస్థితి కనపడుతుంది, ఇది ఇలా ఉంటే మరోవైపు మురికి కాలువ భోజనం చేసే దగ్గరే ఉండటం దారుణం విద్యార్థులు భోజనశాలల్లోకి వెళ్లాలంటే మురికి కాలువ దాటి వెళ్లాలి. దాని ద్వారా అక్కడ విద్యార్థులకు ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంది,భోజనశాలను రోజువారి శుభ్రం చేయకపోవడం వల్ల ఈగల వల్ల అనేక వ్యాధులు వస్తున్నాయి, భోజనశాల శుభ్రం చెయ్యకపోవడం వర్కర్ల నిర్లక్ష్యం కనబడుతుంది,అలాగే జిల్లా ఉన్నతాధికారులు, వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చారు, కానీ ఇంతవరకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయని పరిస్థితి అక్కడ కనబడుతుంది, విద్యార్థులు భోజనం అనంతరం కుళాయి వాటర్ తోనే ప్లేట్లు కడుగుతూ అవే వాటర్‌ని తాగాల్సిన పరిస్థితి గురుకుల పాఠశాలలో ఉంది,ఇలాంటి పరిస్థితులలో మహా గురుకుల పాఠశాలల విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు, పాఠశాలలో మౌనిక సదుపాయాలు లేక విద్యార్థులు రోజు అనారోగ్యం వ్యాధులతో బాధపడుతున్నారు,గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అనేక ప్రాంతాల నుంచి వచ్చి పాఠశాలలో చదువుతున్నారు,వారి తల్లిదండ్రులు అనేక ఆశలతో పాఠశాలకు పంపిస్తున్నారు, భోజనశాలలో 100 మంది విద్యార్థులకు 1 వర్కర్ ఉండాలి కానీ,ఇప్పుడు 700 విద్యార్థు లకు 4 గురు మాత్రమే వర్కర్లు ఉన్నారు, ఇప్పటికైనా జిల్లాలో ఉన్న ఉన్నత అధికారులు భోజనశాలలో ఉన్న మురికి కాలువను శాశ్వత పరిష్కారం చేయాలని, భోజనంలో నాణ్యత పెంచాలని త్రాగునీరు ప్లాంట్ ఏర్పాటు చేయాలని, భోజనశాలలో 7 మంది వర్కర్లను నియమించి రోజు భోజనశాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని, భారత విద్యార్థి ఫెడరేషన్‌గా డిమాండ్ చేస్తున్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే మండల వ్యాప్తంగా నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి సంసిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రదీప్,చైతన్యలు పాల్గొన్నారు.

# నేడు ఆధ్యాత్మిక బహిరంగ సభ



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** జమా అతె ఇస్లామి హింద్ ప్రొద్దుటూరు శాఖ ఆధ్వర్యంలో నేడు నేటి సమాజానికి అంతిమ దైవ ప్రవక్త మహమ్మద్ (స) సందేశం అనే అంశం పై సభ నిర్వహిస్తున్నామని సంస్థ కడప జిల్లా అధ్యక్షులు రహమతుల్లా తెలిపారు. మంగళవారం వారు ఈ విషయమై స్థానిక ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ సమావేశంలో కడప జిల్లా అధ్యక్షులు రహమతుల్లా మాట్లాడుతూ అరబిక్ క్యాలెండర్ ప్రకారం ప్రస్తుతం జరుగుతున్న మాసం రబివుల్ అవ్వల్ మాసం నడుస్తోందని, ఈ నెలలో ముహమ్మద్ ప్రవక్త "స" జన్మించారని, ఈ సందర్భంగా ఆయన భోధనలను, ఆయన తెచ్చిన సంస్కరణలు నేటి సమాజానికి అవశ్యకమని, నేటి సమాజానికి అంతిమ దైవ ప్రవక్త మహమ్మద్ (స) సందేశం అనే అంశం పై బుధవారం సాయంత్రం 6:30 గంటలకు స్థానిక భారత్ ఫంక్షన్ హాల్ లో ఒక గొప్ప ఆధ్యాత్మిక బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి ఇస్లామీయ ధార్మిక పండితులు పట్టణ ప్రముఖులు, విద్యావంతులు తదితరులు హాజరు కానున్నారని తెలిపారు. కావున పట్టణంలోని పుర ప్రజలు కుల మతాలకు అతీతంగా ఈ కార్యక్రమానకి హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమా అతె ఇస్లామి హింద్ స్థానిక పట్టణ అధ్యక్షులు షఫీవుల్లాహ్, స్థానిక కార్యదర్శి మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ చైర్మన్‌ను సన్మానించిన బిజెపి జిల్లా అధ్యక్షులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ నారిశెట్టి సుప్రజమ్మను కడప జిల్లా బిజెపి అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి సన్మానించారు. బిజెపి కడప జిల్లా కార్యాలయంలో పోరుమామిళ్ల మండలం టేకురుపేట పంచాయితీ టేకూరు గ్రామానికి చెందిన నారిశెట్టి సుప్రజమ్మకు బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి వచ్చిన శుభ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు పుప్పాల శ్రీనాథ్ రెడ్డి, కందుల మురళీమోహన్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నా రోజు రమణాచారిలు నారిసెట్టి సుప్రజమ్మ నారిసెట్టి నాగేంద్ర దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల బిజెపి నాయకులు దూల శ్రీనివాస్ రెడ్డి, పోకల బ్రహ్మయ్య,దూల మోహన్ రెడ్డి కందుకూరి చెన్నయ్య,తమ్మిశెట్టి రమణయ్య, తిరుమల శెట్టి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపిటిఎఫ్ నిరసన

**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు,ఈ కార్యక్రమం ఈనెల 11 నుండి 17 వరకు రాష్ట్రంలోని ప్రతి జిల్లా, మండల స్థాయిలోని పాఠశాలల్లో ఉద్యమరూపం జరగనుందని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చెయ్యాలని ఏపీటీఎఫ్ రీజియన్ (పోరుమామిళ్ల, కలసపాడు, కాశినాయన, బి.కోడూరు, బి. మఠం )మండలాల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరామిరెడ్డి, యాసిన్ , కృష్ణారెడ్డి,కిరణ్ కుమార్ .చంద్రశేఖర్ వెంకటరామిరెడ్డి, నాగసుబ్బారెడ్డి, రామకృష్ణ హరినాధ్,సుబ్బయ్య కోరారు. పెండింగ్ లో ఉన్న 4 డి ఎ లను తక్షణమే విడుదల చెయ్యాలని అలాగే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, మెమో 57 ను తక్షణమే అమలు చెయ్యాలని, 30% పిఆర్సి ఐఆర్ ఇవ్వాలని, ఉపాధ్యాయులుకు రావలిసిన అరియర్స్ చెల్లించాలని, అసైన్ మెంట్ బుక్ లెట్ విధానాన్ని రద్దు చెయ్యాలని, ఉపాధ్యాయులను భోధనకే పరిమితం చేయాలని, కస్తూర్బ టీచర్స్ కి రెగ్యులర్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఈ డిమాం డ్ సాధన కోసం జరిగే నిరసన కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, స్టేట్ కౌన్సిలర్స్, జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా కౌన్సిలర్స్, జిల్లాకార్యదర్శులు, రీజియన్ ఉపాధ్యాయులు పిలుపు నిచ్చారు.

# ఉద్యోగుల కార్మికుల సమస్యలను పరిష్కరించాలి -ఏపీఎస్పీఈ జేఏసీ

### ఆర్టీపీపీ చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావుకు వినతి




ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : ఆర్టీపీపీ లో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏపీఎస్పీ జేఏసీ ప్రాంతీయ నాయకులు అన్నారు. మంగళవారము ఆర్టీపీపీ చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఉద్యోగులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. సమస్యలను వాయిదా వేయకుండా వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్మికుల హక్కులు సంక్షేమం పట్ల ఉదాసీనత ఆమోద యోగ్యం కాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# షేక్ ఉస్మాన్ భాష పై దేశద్రోహం కేసు నమోదు చెయ్యాలి

### హిందువుల మనోభావాలను దెబ్బతీస్తే ఊరుకోము - హిందూ జేఏసీ నాయకుల డిమాండ్





**పులివెందుల, మేజర్‌న్యూస్ :** సోషల్ మీడియాలో హిందూ దేవతలపై అసభ్యకరంగా మాట్లాడాడన షేక్ ఉస్మాన్ భాషపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశి భూషణ్ రెడ్డి జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే షేక్ ఉస్మాన్ భాష సోషల్ మీడియాలో హిందూ దేవతలను కించపరిచేలా మాట్లాడిన వీడియోలో చూసి హిందూ జేఏసీ నాయకులు ఉస్మాన్ భాషను పట్టుకోవడం జరిగినది. వారి నుండి పోలీసులు షేక్ ఉస్మాన్ భాషను పూలంగుల సర్కిల్ దగ్గర అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించడం జరిగినది. అనంతరం హిందూ జేఏసీ నాయకులు అర్బన్ స్టేషన్ నందు ఉస్మాన్ భాష పై చర్యలు తీసుకోవాలని ధర్నాకు దిగారు. సిబ్బంది స్పందించి డిఎస్పి దగ్గరికి వెళ్లాలని, ఆ విషయంపై విచారణ చేస్తారని తెలుపగా అక్కడికి వెళ్లి డిఎస్పీ మురళి నాయక్‌కు ఉస్మాన్ భాష చేసిన వివాదాస్పద వాక్యాలను వీడియోల రూపంలో డిఎస్పీ అందజేయడం జరిగినది. అనంతరం శశిభూషణ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ షేక్ ఉస్మాన్ భాష హిందూ దేవుళ్ళపై అసభ్యలంతో సోషల్ మీడియాలో వీడియో కాల్స్ మాట్లాడటం జరిగినది. ఆ వీడియో కాల్ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ మా దగ్గరకు రావడం జరిగినది.హిందూ జేఏసీ సభ్యులందరూ ఎక్కడుంటాడో కనుక్కొని పట్టుకోవడం జరిగినది ఆయనను పోలీసులకు అప్పజెప్పడం జరిగినది. క్రిమినల్ కేసు నమోదు చేసి జైలుకు పంపించాలని పోలీసులు కోరడం జరిగినది. ఉపాధి కోసం విదేశాలకు వెళ్లి భారత దేశంలో ఉన్న 100 కోట్ల హిందువుల విశ్వాసమైన దేవుళ్లపై అసభ్యకరంగా మాట్లాడి హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని కావున కఠిన చర్యలు తీసుకోవాలని హిందూ జేఏసీగా డిఎస్పిని కోరారు. ఉస్మాన్ భాషపై కఠిన చర్యలు తీసుకోకపోతే హిందూ జేఏసీగా పులివెందుల వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి వాలీబాల్ విజేత బద్వేల్ జట్టు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం పుల్లారెడ్డి పల్లె గ్రామంలో జరిగిన వాలీబాల్ పోటీలలో బద్వేల్ జట్టు విజేతగా నిలిచింది. మేరీ మాత ఉత్సవాల సందర్భంగా పుల్లారెడ్డిపల్లి యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పోటీలను రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ డైరెక్టర్ సాధనకారి రంతు, టిడిపి మండల యువ నాయకుడు పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డిలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు జట్లు పోటీలలో తలపడగా బద్వేల్ జట్టు ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. పుల్లారెడ్డిపల్లె జట్టు ద్వితీయ బహుమతి సాధించింది. మొదటి బహుమతి పొందిన బద్వేల్ జట్టుకు మండల టిడిపి యువ నాయకుడు పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి రూ. 10,000లు నగదు బహుమతి అందజేశారు. ద్వితీయ బహుమతి పొందిన పుల్లారెడ్డిపల్లి జట్టుకు కిషోర్ రూ. 5 వేలు నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల యువనాయకులు పెద్దిరెడ్డి రామకృష్ణారెడ్డి, క్రీడాకారులకు రెండు రోజులు భోజన వసతి కల్పించారు.

# విజ్ఞాన సంపదను వివేచనతో ఉపయోగించుకోవాలి

### ఉపాధ్యాయుడు కామేష్



**వేంపల్లె మేజర్‌న్యూస్:** విజ్ఞాన సంపదను వివేచనతో ఉపయోగించుకోవాలని ప్రభుత్వ ఉపాధ్యాయుడు కైలాస్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత వారోత్సవాలను నిర్వహించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి వ్యక్తి డిజిటలైజేషన్ ద్వారా అవసరమైన విజ్ఞానాన్ని సంపాదించి జీవిత పురోభివృద్ధి సాధించాలని కంప్యూటర్ అధ్యాపకులు కిరణ్మయి, షఫివుద్దీన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు డా.ఓబుల్ రెడ్డి, డా.మల్లేశ్వరమ్మ, శేషమ్మ, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్, కౌన్సిలర్ల ఫోన్ లకే సమాధానమివ్వని కమిషనర్ ప్రజలకు జవాబిస్తారా..!



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** చైర్మన్, కౌన్సిలర్ల ఫోన్ లకే సమాధానమివ్వని కమిషనర్ ప్రజలకు జవాబిస్తారా అని 13వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష ప్రశ్నించారు. మంగళవారం ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సాధారణ సమావేశ భవనంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో చైర్మన్ ఫోన్ కు సమాధానం చెప్పకపోవడంపై క్షమాపణ కోరితే ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సభ నుంచి కమిషనర్, అధికారులు వెళ్లి పోవడం సరైన చర్య కాదన్నారు. చైర్మన్, కౌన్సిలర్ల ఫోన్ లకే ఆయన సమాధానం ఇవ్వని పక్షంలో ప్రొద్దుటూరు ప్రజల ఫోన్ ద్వారా సంప్రదిస్తే ఇంక ఆయన సమాధానం ఇస్తారా అని ప్రశ్నించారు. ఈ అజెండా లో దాదాపు 30 లక్షల అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలు వున్నాయని తెలిపారు. 15 నెలల కాలంలో ప్రొద్దుటూరులో జరిగిన అభివృద్ధి ఏమిటో టిడిపి కౌన్సిలర్లు ప్రజలకు సమాధానం ఇవ్వాలన్నారు. ఎగ్జిబిషన్ విషయం ఇంతవరకూ కొలిక్కి రాకపోవడం దారుణమన్నారు. ఈ కౌన్సిల్ సమావేశం విషయాన్ని మున్సిపల్ ఉన్నతాధికారుల దృష్టికి, ముఖ్యమంత్రి కార్యాలయానికి తెలుపుతామన్నారు.

# నల్లగొండ వారి పల్లెలో అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల మండలం నల్లగొండ వారి పల్లె గ్రామ సమీపంలోని మంగళవారం ఆవుగుట్ట అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు గ్రామస్తుల మరియు వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా నూతన ఆంజనేయ స్వామి విగ్రహానికి వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య సాంప్రదాయంగా భక్తిశ్రద్ధలతో విగ్రహానికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారిని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని చేపట్టి స్వామివారికి పట్టు వస్త్రాలతో తమలపాకులతో అమర్చిన గజమాల పూలమాలలతో ప్రత్యేక అలంకారంలో ఆంజనేయ స్వామివారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ మూడు రోజుల కిందట కుక్కల దాడిలో వానరం(కోతి) మరణించడంతో వానరాన్ని అక్కడ పూడ్చడం జరిగిందన్నారు. గ్రామ పెద్దల సలహాలు సూచనల మేరకు గ్రామ సుభీక్షం కొరకు ఆంజనేయ స్వామిని నెలకొల్పితే బాగుంటుందని గ్రామ పెద్దలు నిర్వహించడంతో ఈ అభయ ఆంజనేయస్వామిని శాస్త్రోత్సంగా ఇక్కడ నెలకొల్పడం జరిగిందని, రానున్న రోజులలో ఇక్కడ ఆలయం నిర్మించేందుకు చర్యలు చేపడతామని, ప్రతినిత్యం స్వామివారికి ధూప దీప నైవేద్య కైకర్యాలు జరిగే విధంగా చేస్తామని తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను అర్చకులు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పులివెందుల యూట్యూబ్ హరి టీం సభ్యులు మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మురళి, రాఘవేంద్ర, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి

### కార్మిక శక్తి పోరాట యూనియన్ అధ్యక్షుడు కె.ఓబులేసు

**చెన్నూరు, మేజర్‌న్యూస్:** యూరియా కొరత మండలం లోని రైతన్నలను పట్టిపీడిస్తుందని ఖరీఫ్ సీజన్ ప్రారంభమై సుమారు రెండు నెలలు కావస్తున్న ప్రభుత్వం రైతులకు యూరియా కొరత తీర్చడం లేదనే అసంఘటితరంగా భవాని నిర్మాణ కార్మిక శక్తి పోరాట యూనియన్ అధ్యక్షుడు కే. ఓబులేసు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చాలీ చాలని యూరియాతో రైతులు ప్రతినిత్యం ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వం రైతు సేవా కేంద్రం దగ్గర పోలీసుల సహకారంతో అందిస్తున్న యూరియా టోకన్లు చిన్నా సన్న కారు రైతులకు అందలేదన్నారు. మంగళవారం ఉప్పరపల్లిలో రైతులకు యూరియా ఇస్తున్నారని సమాచారం తెలియడంతో ఉప్పరపల్లి చుట్టూ పక్కల గ్రామాల రైతులు ఉదయం నుంచే యూరియా కోసం వేచి ఉన్నారన్నారు. మధ్యాహ్నం వరకు వేచి ఉంటే ఆధార్ కార్డు పై ఒక యూరియా బస్తా పంపిణీ చేశారన్నారు. పాలకులు,అధికారులు రైతుల సమస్యపై ఎందుకు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం చాలీచాలని ఎరువులు అందజేయడంతో సరైన సమయానికి ఇవ్వకపోవడంతో ఎరువులు పంటకు వేయక దిగుబడి రాక పెట్టుబడి పెట్టిన అప్పులు రెట్టింపు అవుతున్నాయన్నారు.ఓ పట్టా పాస్ బుక్ పై రెండు బస్తాలు అందజేస్తే ఎక్కువగా సాగు చేసిన పంటలకు ఎంత వేయాలని రైతులు ప్రశ్నిస్తున్నారన్నారు.అదును తప్పిపోయాక యూరియా వేస్తే ఉపయోగం లేదన్నారు.అదే ఎరువులను మార్కెట్లో విక్రయాలు చేస్తే ఇంత ఇబ్బంది వచ్చేది కాదన్నారు.రైతులకు యూరియా కొరత తీర్చకపోతే కార్మిక సంఘం తరపున ప్రజా సంఘాలు,గ్రామాల రైతులను,వ్యవసాయ కూలీలతో వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ధర్నా చెప్పడతామన్నారు.అవసరం మేరకు యూరియా పంపిణీ చేయాలి:

### రైతు సేవా కేంద్రం పరిధిలోని రైతులకు పంపిణీ చేయాలి



యూరియాను అవసరం ఉన్న మేరకు రైతులకు పంపిణీ చేసి యూరియా పంపిణీలో ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు రాకుండా చూడాలి.ఆయా రైతు సేవా కేంద్రం పరిధిలోని రైతులకు ఇస్తే ఇబ్బంది ఉండదు.

**- కొండారెడ్డి రైతు (ఉప్పరపల్లి)**

### యూరియా కోసం అవస్థలు తప్పడం లేదు:



అధికంగా వరి సాగు చేసిన వారికీ కూడా కొన్ని యూరియా బస్తాలు ఇవ్వడంతో యూరియా కోసం అవస్థలు తప్పడం లేదు.అవసరం మేరకు యూరియా ఇవ్వక పోవడంతో తిప్పలు తప్పడం లేదు.భూమి సాగును బట్టి యూరియా పంపిణీ చేస్తే బాగుంటుంది.

**-నర్సారెడ్డి రైతు (నర్సారెడ్డి పల్లి)**

## ఘాట్ రోడ్డులో ప్రమాద నివారణపై అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్



చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : కడప జిల్లా యస్. పి.ఆదేశాల మేరకు ఊటుకురు నుండి జిల్లా సరిహద్దు వరకు ఉన్న ఘాట్ రోడ్డులో జరిగే ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా రోడ్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. ఈ జాయింట్ ఇన్స్పెక్షన్‌లో చింతకొమ్మదిన్నె సీఐ బాలమద్దిలేటి , డి.టి.ఆర్. బి సీఐ బాబా , ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి , నేషనల్ హైవే విభాగం నుండి డిప్యూటీ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, ఆర్టీవో ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఘాట్ రోడ్డులో ప్రమాదాలకు దారితీసే స్థలాలను గుర్తించి, వాటిని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై క్షుణ్ణంగా పరిశీలన చేసి, సూచనలు ఇచ్చారు. ప్రమాద నియంత్రణ చర్యల్లో భాగంగా రోడ్ మరమ్మత్తులు, హెచ్చరిక బోర్డులు, మరియు ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన ఏర్పాట్లు చర్చించబడ్డాయి. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్ క్షమాపణ చెప్పాలని వైసీపీ కౌన్సిలర్ల డిమాండ్

### అజెండా ప్రస్తావన లేకుండానే వెళ్లిపోయిన ఎమ్మెల్యే, కమిషనర్



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ భవనంలో మంగళవారం మున్సిపల్ ఛైర్మన్ భీముని పల్లె లక్ష్మి నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. ఈ సందర్భంగా గత నెలలో కౌన్సిల్ సమావేశం నిర్వహించాల్సి వుండగా కమిషనర్ చింతా రవిచంద్ర రెడ్డి ఛైర్మన్ ఫోన్ కు సమాధానం ఇవ్వలేదని ఇందుకు క్షమాపణ చెప్పాలని వైసీపీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. కాగా కమిషనర్ స్పందిస్తూ తాను ఆ సమయంలో ఉన్నతాధికారులతో సమావేశానికి వెళ్లినట్లు అందుకే తాను కాల్ లిఫ్ట్ చేయలేక పోయినట్లు వివరించారు. కానీ దీనికి తృప్తి చెందని వైసీపీ కౌన్సిలర్లు క్షమాపణ చెప్పాలని ఛైర్మన్ పోడియం వద్ద నేలపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. కాగా కొద్ది సేపటికి కమిషనర్ ను అవహేళన చేస్తున్నారంటు టిడిపి కౌన్సిలర్లు కూడా నేలపై బైఠాయించారు. పరిస్థితి సద్దుమణగని పక్షంలో ఎమ్మెల్యే, టిడిపి కౌన్సిలర్లు, కమిషనర్, మున్సిపల్ అధికారులు కౌన్సిల్ సమావేశ భవనం నుండి బయటికి వెళ్ళారు. ఈ సందర్భంగా వైసీపీ కౌన్సిలర్లు మాట్లాడుతూ కమిషనర్ కేవలం ఎగ్జిబిషన్ ను టిడిపి నాయకులకే కట్టబెట్టాలని, కొత్తపల్లి పంచాయతీలో టిడిపి కార్యకర్తలు నిర్వహిస్తున్నారని వారి ఆదాయం కోసం పట్టణంలో ఎగ్జిబిషన్ నిర్వహించకూడదని ఇలా వ్యవహరించారని విమర్శించారు. కమిషనర్ సభ నిర్వహించే వరకు తాము కౌన్సిల్ సమావేశ భవనంలోనే వుంటామని తెలిపారు. సభ జరగని పక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. కాగా అనంతరం ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కమిషనర్ చాంబర్ లో విలేఖరుల సమావేశం నిర్వహించడం, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష, వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్ విలేఖరుల సమావేశాలు నిర్వహించారు. కాగా మున్సిపల్ ఛైర్మన్ భీముని పల్లె లక్ష్మిదేవి నాగరాజు మాట్లాడుతూ మంగళవారం మధ్యాహ్నం 3:45 నిమిషాలకు కౌన్సిల్ సమావేశం ప్రారంభమైందని, తన పై కమిషనర్ వ్యవహరించిన తీరుకు నిరసనగా క్షమాపణ కోరగా సాయంత్రం 4:30 గంటలకు కమిషనర్ ఎమ్మెల్యే, టిడిపి కౌన్సిలర్లు, అధికారులతో కలిసి సభ నుంచి బయటకు వెళ్లి పోయారని వివరించారు తాను సమావేశంలో వున్న సమయంలోనే ప్రజా సమస్యలపై చర్చించకుండా కమిషనర్ వెళ్లడం సభా నియమావళికి విరుద్ధమన్నారు. కమిషనర్ వచ్చే వరకు కౌన్సిల్ సమావేశ భవనంలోనే వుంటామని వివరించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి..!

### మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి

బద్వేల్, మేజర్‌న్యూస్ : వాతావరణ మార్పుల వల్ల వచ్చు సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి అని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి సూచించారు. గాంధీనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం మెడికల్ ఆఫీసర్ లు , హెల్త్ సెక్రటరీ లు మరియు ఆరోగ్య కేంద్ర సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందించే వైద్యసేవలు ,రికార్డులు నిర్వహణ అంశాలపై మెడికల్ ఆఫీసర్ ను మరియు పీహెచ్‌సి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు ప్రజలు ఫ్రైడే డ్రై డే పక్కగా నిర్వహించడంతో పాటు హెల్త్ సెక్రెటరీ లు ఫీల్డ్ లో అప్రమత్తంగా వుండి సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పురపాలక పరిధిలోగాంధీనగర్,కోటవీధి ,గుంతపల్లెలో పట్టణ ఆరోగ్య కేంద్రాలు మరియు తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వున్నాయనివాటసేవలువినియోగించుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రమునకు వచ్చేప్పుడు ఆధార్ కార్డు మరియు ఆధార్ కు లింకు అయిన మొబైల్ నంబర్ గల మొబైల్ తప్పక తీసుకొనిరావలెను. ఆధార్ ఎందుకంటే వారి ఆధార్ తో వారి ఆరోగ్య వివరాలు, వాడేమందులు ఆన్లైన్ అయి ఉన్నందున వారి వివరములు తెలుసుకునేందుకు మరియు వైద్యం చేసిన తర్వాత వివరాలు నమోదు చేయుటకు అవసరం అని తెలిపారు. పురపాలక సంఘం లోని నాలుగు ఆరోగ్యకేంద్రాలలో తగినంత మంది సిబ్బందితో పాటు అన్నిపరీక్షలు (లిక్విడ్



ప్రొఫైల్, కిడ్నీ ఫంక్షన్ టెస్టు, లివర్ ఫంక్షన్ టెస్టు, షుగర్ మొదలయిన 62 రకాల టెస్టులు )అధునాతనమైన పరికరాల ద్వారా ఉచితముగా చేసి మందులు కూడా ఉచితముగా ఇస్తారు. కావున ప్రభుత్వం ఉచితముగా కలిపించే ఈ సౌకర్యాలను బద్వేల్ పురపాలక సంఘము ప్రజలు సద్వినియోగము చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డా. శరత్ చంద్ర, డా.శ్రీనివాసులు, డా. సౌమ్య,హెల్త్ సూపర్వైజర్ శివరాంరెడ్డి హెల్త్ సెక్రెటరీ లు మరియు ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## సామాజిక అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి - అట్లూరు ఎస్సై రామకృష్ణ

అట్లూరు, మేజర్‌న్యూస్: విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని అట్లూరు ఎస్సై రామకృష్ణ సూచించారు కడప జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్ ఆలోచన మేరకు ఆయన అట్లూరు జడ్పీ హైస్కూల్ లో మంగళవారం పోలీస్ పాఠశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు చట్టాలు, సైబర్ నేరాలు, వ్యసనాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు అనంతరం ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణ, గంజాయి వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థుల్లో చిన్నప్పటి నుండే అవగాహన పెంపొందిస్తే, రాబోయే రోజుల్లో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు పిల్లలకు సమాజం లో జరిగే సామాజిక అంశాలపై సరైన అవగాహన కల్పిస్తే, రేపటి సమాజం మరింత భద్రమవుతుందనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు సురక్షిత ప్రయాణ పద్ధతులు, రోడ్డు పై ఎలా సురక్షితంగా నడవాలి, రోడ్డు దాటేటపుడు పాటించాల్సిన నియమాలు, సైకిల్ నడిపేటప్పుడు, కుటుంబ సభ్యులతో కార్, బస్సుల్లో ప్రయాణించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హెల్మెట్, సీటుబెల్ట్ వాడక ప్రాముఖ్యత, రోడ్ల పై మొబైల్ వాడకం వల్ల జరిగే ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు అవగాహన కల్పించినట్లు చెప్పారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి



సమాచారమివ్వాలని అవగాహన కల్పించారు. ప్రస్తుతం డిజిటల్ అరెస్ట్, జాబ్ ఫ్రాడ్, సైబర్ సెల్బరి, సైబర్ స్టాల్ కింగ్ ఏపీకె ఫైల్స్ ఓపెన్ చేయొద్దని, వాటివల్ల జరిగే మోసాలు ఎక్కువగా ఉన్నాయని, వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియా పై జాగ్రత్తగా ఉంటూ కెరీర్ పై దృష్టిపెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు ఇంటి దగ్గర ఉన్న చుట్టుపక్కల వారికి వివరించి రోడ్డు ప్రమాదాలు నివారించడానికి వారియర్స్ గా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రైటర్ నాగేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు,చంద్ర,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## అన్నదాతకు అండగా మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ

మైదుకూరు మేజర్‌న్యూస్ : అన్నదాతకు అండగా మైదుకూరు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శెట్టిపల్లి రఘురామి రెడ్డి, ఆధ్వర్యంలో మంగళవారం వైస్సార్సీపీ కార్యాలయం నుండి కడప రోడ్డు లోని అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయం వరకు మైదుకూరు నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి రైతులు వైస్సార్సీపీ కార్యకర్తలు వేలాదిగా పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు యూరియాను సక్రమంగా అందించకుండా కూటమి ప్రభుత్వం బ్లాక్ మార్కెట్లోకి తరలిస్తుందని బ్లాక్ మార్కెట్ కు తరలించే యూరియాను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అరటి ,చీని, ఉల్లి,వరి కనీస మద్దతు ధర కల్పించకుండా రైతుల సమస్యలను రైతుల కష్టాలను గాలికి వదిలేసిన ఈ కూటమి ప్రభుత్వానికి నిరసన ర్యాలీ ద్వారా నైనా కనువిప్పు కలుగుతుందని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం క్రింద ప్రతి ఏడాది వ్యవసాయానికి పెట్టుబడి సహాయం కింద ప్రతి రైతుకు 20వేలు ఇస్తానన్న చంద్రబాబు ఏ ఒక్క రైతుకు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. రైతుకు ఇన్సూరెన్స్ గాని, ఇన్పుట్ సబ్సిడీలు గాని ఎటువంటి సాయం అందించకుండా రైతుని నిట్టనిలువునా ముంచారని ఈ కూటమి ప్రభుత్వాన్ని రైతుల తరఫున వైఎస్ఆర్సిపి ఎప్పుడు ఎండగడుతూనే ఉంటుందన్నారు. నేడు రైతు పండిస్తున్న ప్రతిపంటకు గిట్టుబాటు ధర రాక పూర్తిగా అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని అంతేకాకుండా రైతులు దళారుల చేతిలో మోసపోతూనే ఉన్నారన్నారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు వైఎస్ఆర్సిపి పోరాడుతూనే ఉంటుందన్నారు. మైదుకూరు నియోజకవర్గంలో దాదాపు 90శాతం రైతులు అన్ని రకాల పంటలు వేసుకున్నారని అలాంటి రైతులకు సకాలంలో యూరియా అందించవలసిన బాధ్యత ప్రభుత్వానికి గాని పాలకులకు గాని లేదా అని మండిపడ్డారు. ఈ వారంలో రైతులకు ఏరియా అందించలేని పక్షంలో అనేక ధర్నాలు, ర్యాలీలకు సిద్ధపడతామని అన్నారు. పోలీసులను అడ్డుపెట్టి మా



ర్యాలీలను ఆపడం అరచేతిని అడ్డుపెట్టి సూర్య కాంతిని ఆపినట్లే నన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ శాఖ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి,రెడ్యాం వెంకటసుబ్బారెడ్డి, మైదుకూరు జెడ్పిటిసి ఏ వి సుబ్బారెడ్డి, మైదుకూరు పట్టణ అధ్యక్షుడు కేపీ లింగన్న ,మైదుకూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భరత్ కుమార్ రెడ్డి,షరీఫ్,ఎంఆర్ ఫ్ సుబ్బయ్య,దువ్వూరు ఎంపీపీ జయ చంద్రరెడ్డి, చాపాడు ఎంపీపీ లక్ష్మయ్య, మైదుకూరు వైస్ ఎంపీపీ రఘురామిరెడ్డి, రైతు సంఘం నాయకుడు నాగిరెడ్డి,నేటిపల్లి శివరాం , మదీనా దస్తగిరి, ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి, కాజీపేట రాఘువ ,మోహన్,టి వో పల్లి రవి శంకర్ రెడ్డి, మాజీ స్టేట్ జాయింట్ సెక్రెటరీ ప్రశాంత్ రెడ్డి, మాజీ జిల్లా జాయింట్ సెక్రెటరీ గోవిందు రవిశంకర్ రెడ్డి, మైదుకూరు మున్సిపాలిటీ సోషల్ మీడియా కోఆర్డినేటర్, భారీగా రైతులు వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోస్ ఆలుక్కాస్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా రక్తదానం




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న జోస్ ఆలుక్కాస్‌లో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం సిబ్బంది రక్తదానం చేశారు.రిమ్స్ బ్లడ్ బ్యాంక్, తలసేమియ అండ్ బ్లడ్ డోనార్స్ ఫౌండేషన్ సహకారంతో తలసేమియ పిల్లల కొరకు ఈ రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా రిమ్స్ బ్లడ్ బ్యాంక్ బాధ్యులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జోస్ ఆలుక్కాస్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సిబ్బంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమన్నారు.తలసేమియా తో బాధపడుతున్న చిన్నారులకు ఈ రక్తాన్ని ఎక్కిస్తామని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో జోస్ ఆలుక్కాస్ ముందుందని తెలిపారు. రక్తదానం చేసిన సిబ్బందిని ప్రత్యేకంగా అని అభినందించారు. మహిళా సిబ్బంది కూడా రక్తదానం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.జోస్ ఆలుక్కాస్ మేనేజర్ ఆర్. గణేష్ మాట్లాడుతూ ఖాతాదారులకు నాణ్యమైన, స్వచ్ఛమైన బంగారు ఆభరణాలు,వజ్రాలు జోస్ ఆలుక్కాస్ అందిస్తుందని తెలిపారు. ఈనెల 13 వ తేదీ నాటికి కడపలో షోరూం ప్రారంభించి సంవత్సరం పూర్తవుతుందన్నారు. ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 13 నుంచి 19 వరకు అన్ని కొనుగోళ్ళపై ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయని చెప్పారు.సామాన్య, మధ్యతరగతి వారి కోసం బంగారం పొదుపు పథకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మొదటి వార్షికోత్సవం సందర్భంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే 19 మంది సిబ్బంది రక్తదానం చేశారని తెలిపారు. రక్తదానం చేసిన వారిని అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో తల సేమియా అండ్ బ్లడ్ డోనర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కే.రవికుమార్, జోస్ ఆలుక్కాస్ పి.ఆర్.ఓ పవన్, రిమ్స్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది శారద, ఈశ్వరరావు, హరి, జయచంద్ర, జోస్ ఆలుక్కాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

## అట్లూరు ఎస్సై రామకృష్ణ



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండల పోలీస్ స్టేషన్ పరిధిలో అనధికారంగా మద్యం అమ్మకాలు, బెల్ట్ షాపులు నిర్వహించినా, బెల్ట్ షాపులను ప్రోత్సహించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అట్లూరు ఎస్సై రామకృష్ణ తెలిపారు ఈమేరకు మంగళవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ బెల్టు షాపులను ప్రోత్సహించినా, నిర్వహించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు అట్లూరు మండల పరిధిలో గల మద్యం షాపు యజమానులను హెచ్చరించారు ఇటీవల అక్రమ షాపులపై కేసులు నమోదు చేసి వారి వద్ద నుంచి మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు అట్లూరు స్టేషన్ పరిధిలో నాటుసారా, అనధికార మద్యం విక్రయాలు, బెల్ట్ షాపులు, గంజాయి అమ్మకాల గురించి 9121100629 అను నెంబర్ కు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు

# రంతుకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపిటిసి రమణ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఏపీ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్‌గా "సాధనకారి ఖాజా రంతు"కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం నుండి నియమితులు అయినందుకు, మంగళవారం ఆయన స్వగృహానికి వెళ్లి ఎంపిటిసి కలవకూరి రమణ నాయుడు మరియు శ్రీకాంత్ ఘనంగా గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాపయ్య, కరీముల్లా, కేశవ, నాయబ్, నాగేంద్ర, మురళి, శివ, గణేష్ పలువురు పాల్గొని రంతుకు శుభాకాంక్షలు తెలిపారు.

# నాణ్యమైన వస్తువులు వాడండి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడండి

## పురపాలక కమిషనర్ రాముడు



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని టీ షాపులు హెూటల్ యజమానులు నాణ్యమైన వస్తువులు వాడాలని ప్రజా ఆరోగ్యాలను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ రాముడు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పులివెందుల మున్సిపల్ కమిషనర్ డి.రాముడు పార్నపల్లి రోడ్డులోని టీ షాపులను తనిఖీ చేశారు. ప్రజల ఆరోగ్యానికి హాని చేసే టీ పొడి కాకుండా నాణ్యమైన టీ పొడిని వాడాలన్నారు.అనంతరం కమిషనర్ ఆదేశానుసారం శానిటరీ సెక్రటరీలు శ్రీ రామ టెంపుల్ సచివాలయ పరిధి నందు తడి చెత్త పొడి చెత్త వేరుచేయడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వాడుక నిషేధం గురించి మహిళలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు టీ షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల మీద దాడులను అరికట్టాలి

**బాధ్యులైన వారిపై కఠిన చర్యలు చేపట్టాలి**
**రోజురోజుకు దళితులపై దాడులు**
**దళిత ఫెడరేషన్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** దళితులపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని, ప్రభుత్వాలు దాడులను వెంటనే అరికట్టాలని దళిత ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ అన్నారు. రమేష్ బాబు మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉండి నియోజకవర్గం కాళ్ల మండలం సిసలి గ్రామంలో మాలలపై దాడులు చేయడం దారణమన్నారు. ఈ దాడులలో మహిళలకు యువకులకు తీవ్రంగా గాయాలయ్యాయి అన్నారు. గతంలో కూడా ఇక్కడ దళితులపై దాడి జరిగిందన్నారు. మొన్న చెరుకువాడలో, ఇలా వరుసగా దాడులు చేయడం బాధాకరమన్నారు. గతంలో ఉండి నియోజకవర్గంలో అగ్రకులాల వారు అంబేద్కర్ ఫ్లెక్సీలు చింపివేయడం జరిగిందన్నారు. రోజురోజుకు దళితులపై దాడులు పెరుగుతూనే పోతున్నాయి అన్నారు. వెంటనే దళితుల మీద దాడులను అరికట్టి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# సబ్ జైల్ ఖైదీలకు హెచ్ఐవి పై అవగాహన

## ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సొసైటీ




**పులివెందుల, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సొసైటీ ఆదేశాల మేరకు స్థానిక కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పులివెందుల సబ్ జైల్లోనికి ఖైదీలకు హెచ్ఐవి పై అవగాహన కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ప్రాజెక్ట్ మేనేజర్ వల్లి మాట్లాడుతూ హెచ్ఐవి వచ్చిన తర్వాత బాధపడే కంటే రాకముందు జాగ్రత్తలు తీసుకోవడం మంచిది అలాగే ఐసిటిసి కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ యువత హెచ్ఐవి గురించి తెలుసుకోవడం చాలా మంచిదని చెప్పారు. డి ఎస్ ఆర్ సి కౌన్సిలర్ బాధల వల్లి మాట్లాడుతూ సుఖ వ్యాధులు హెచ్ఐవికి రహదారులు అని సూచించడం జరిగింది. ఇన్చార్జి జైలర్ కర్ణాకర్ మాట్లాడుతూ యువత సత్ప్రవర్తనతో మెలగాలని ఇలాంటి వ్యాధులు ఎలాంటి మత్తుపదార్థాలతో వెళ్ళకూడదు అని కర్ణాకర్ కొనియాడారు. ఈ కార్యక్రమానికి వలి, వెంకటసుబ్బయ్య, అనురాధ, నాగిన్ భాష సీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తప్పక తీసుకోవాలి

**డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ షేక్ రోషిణి, డాక్టర్ హేమలత**



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** గర్భవతులు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని ప్రభుత్వ వైద్య అధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ షేక్ రోషిణి, డాక్టర్ హేమలతలు పేర్కొన్నారు. మంగళవారం దువ్వూరు ప్రాదమిక అరోగ్య కేంద్రం నందు ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం" దువ్వూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ షేక్ రోషిణి, డాక్టర్ హేమలత ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలోదువ్వూరు మండలం పరిధిలో ని అన్ని సచివాలయం పరిధిలోని గ్రామాల నుండి 25మంది గర్భిణీ స్త్రీలు పాల్గొన్నరు, ఈ కార్యక్రమంలో 13మంది హైరిస్క్ గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేయడమైనది మరియు అందరికి ఆరోగ్య పరీక్షలు, సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, మరియు వారిని ఎత్తు, బరువు, హెచ్ బి గ్రూపింగ్, రక్త పరీక్ష లు, యూరిన్, ఆల్బుమిన్, షుగర్ పరీక్షలు చేసినట్లు ల్యాబ్ టెక్నీషియన్ బయన్న తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ రక్తహీనత ఉన్న గర్భిణీ స్త్రీలు అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే పోషకాలు కలిగిన చిక్కిలు , ప్రోటిన్స్,విటమిన్స్ కలిగిన కోడిగుడ్లు,పాలు, ఖనిజ లవణాలు కాల్సియం కలిగిన రాగి పిండితో తయారు చేసిన రాగి జావా మొదలైన పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని డాక్టర్లు గర్భవతులకు సూచించారు. ఆకుకూరలు ప్రతిరోజు తీసుకునే ఆహారంలో ఉండాలని తెలిపారు. ప్రమాదకర గర్భిణీ స్త్రీలు డాక్టర్ల పర్యవేక్షణలో ఉండాలని సూచించారు. ప్రతి ఒక్క గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రి నందు కాన్పులు చేయించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం వారు అందించే ప్రోత్సహకాలను జనని సురక్ష , ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన, జనని సురక్ష యువజన పథకాల ద్వారా ప్రతి గర్భిణీ స్త్రీ లబ్ధి పొందాలని డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమములో హాస్పిటల్ స్టాఫ్ మరియు ఆల్ సూపెర్వైసర్స్ స్టాఫ్, ఏఎన్ఎంలు, సిహెచ్ఓలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమీక్ష సమావేశం




**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల మండలంలోని టేకురుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారి, జిల్లా స్టాటిస్టికల్ ఆఫీసర్ రమేష్ రెడ్డి, రాజశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైద్యులు మేరీ ఎల్సా, శ్రీవిద్య, కరిష్మా లు పాల్గొని, ఏఎన్ఎం లు మరియు ఎం ఎల్ హెచ్ పి లకు స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మాత–శిశు సంరక్షణ లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గ్రామస్థాయిలో ఆరోగ్య కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. కొత్రపాటిపల్లి గ్రామంలో మాత–శిశు సంరక్షణ సేవలను ఫీల్డ్ స్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రజలకు అందుతున్న సేవల స్థితిగతులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సమావేశంలో పర్యవేక్షక సిబ్బంది సాదు వెంకటేశ్వర్లు, నిర్మలదేవి, రఘురామ్, సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయ అభివృద్ధికి కృషి చేయాలి



**చాపాడు మేజర్ న్యూస్ :** గ్రంథాలయానికి వచ్చే పాఠకుల సంఖ్యను పెంచి గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సయ్యద్ అమీరుద్దీన్ తెలిపారు. చాపాడు శాఖా గ్రంథాలయంను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని రికార్డులను పరిశీలించారు. గ్రంథాలయానికి వచ్చే దిన,వార,మాస,పత్రిక ల ను పరిశీలించారు. గ్రంథాలయానికి రావాల్సిన పన్ను బకాయిలు సకాలంలో వచ్చేలా చూడాలని తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధి ,పాఠకుల సంఖ్య,సభ్య త్వములు మొదలైన వాటిమీద దృష్టి సారించాలని ఆదేశించారు. గ్రంథాల యంను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా నిర్వహణ వుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జె శివ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.